జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 123 విశాఖపట్నం సోమవారం 09 జనవరి 2023 8 పేజీలు వెల : 5.00

# ఏపీని మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం..

## వైసీపీపై యుద్ధం ప్రకటించిన పవన్, బాబు..



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాన్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరుగగా.. భేటీ అనంతరం ఇద్దరూ కలిసి ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని నిర్ణయించిన ఈ ఇద్దరు నేతలు.. సర్కార్ నిర్ణయాలపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోందని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఇద్దరు నేతలు ఫైర్ అయ్యారు. పెన్షన్లు తీసేయడం, రైతులు, ప్రజల సమస్యలపై చర్చించామన్నారు. బ్రిటీష్ కాలం నాటి జీవోతో ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని, వైజాగ్‌లో తనను కూడా అడ్డుకున్నారని, కుప్పంలో చంద్రబాబును కూడా అలాగే అడ్డుకున్నారని ఫైర్ అయ్యారు పవన్. ఈ భేటీలో జీవో నెంబర్ 1 పై ఎలా పోరాడాలనే అంశంపై చర్చించామన్నారు.

**ప్రెస్‌మీట్‌లో చంద్రబాబు కామెంట్స్..**

'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదా? ఇప్పటంలో పవన్ అడ్డుకున్నారు. ఆంక్షలతో అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారు. నేను ఎక్కడికి పోయినా అడ్డుకుంటున్నారు. గంజాయి, డ్రగ్స్‌పై పోరాడితే మా ఆఫీస్‌పై దాడి చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనం అయిపోయాయి. ప్రజా జీవితం అంధకారంగా మారిపోయింది. బ్రిటీష్‌కాలం నాటి జీవోలు తీసుకొస్తారా?. నల్ల జీవో తెచ్చి ఉన్మాదుల్లా వ్యవహరిస్తారా? సొంత నియోజకవర్గంలో నన్ను అడ్డుకుంటారా? మహిళలపై హత్యాయత్నం కేసులు పెడుతారా? ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కందుకూరు, గుంటూరు ఘటనలు వైసీపీ కుట్ర. ఈ కుట్రను పోలీసులు అమలు చేశారు. సభలకు అనుమతి ఇవ్వకపోవడం ఏంటి? సినిమా వాళ్లకు కూడా పర్మిషన్లు ఇవ్వరా? ఈ విషయాన్ని అవసరమైతే కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సింది గవర్నర్. కేంద్రం కూడా జోక్యం చేసుకోవాలి. ఏపీలో ఎమర్జెన్సీ కంటే భయంకరమైన పరిస్థితి ఉంది' అని వైసీపీ సర్కార్ విధానాలపై నిప్పులు చెరిగారు చంద్రబాబు.

(మిగతా 2లో..)

# సమరోత్సాహంతో కదం తొక్కుతున్న సంక్రాంతి కోళ్లు..

## పందాలకు అనుమతులపై పోలీసులు ఏమంటున్నారంటే..



ఏలూరు : బరులు సిద్ధమయ్యాయి. సంక్రాంతి కాక్ ఫైట్‌కు సై అంటూ పందెంకోళ్లు కాలు దువ్వుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేల సందడి జోరుమీదుంది. కత్తి గట్టిన పందెంకోళ్లు.. యుద్ధానికి సిద్ధమంటున్నాయి. సమరోత్సాహంతో కదం తొక్కుతున్నాయి. అయితే ఒకవైపు బరులు సిద్ధమవుతుంటే.. మరోవైపు కోడి పందాలపై ఉక్కుపాదం మోపుతున్నారు పోలీసులు. సంక్రాంతి పందెంరాయుళ్లుకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పందేలకు స్థలాలు, తోటలు లీజుకిచ్చేవారికి కూడా ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. రూల్స్ బ్రేక్ చేసి బరులకు స్థలాలిస్తే క్రిమినల్ కేసులు పెడతామని వార్నింగ్ ఇస్తున్నారు. అంతేకాదు. పలు ప్రాంతాల్లో పందాలకు సిద్ధమవుతున్న బరులను ధ్వంసం చేస్తున్నారు. ఆకివీడు, భీమవరం, అడవి నెక్కలంలో బరులను.. ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. మరోవైపు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గత మూడేళ్లలో 4వేల కేసులు నమోదయ్యాయి. 7వేల మందిని అరెస్ట్ చేశారు. ఐతే ఈ ఏడాది మాత్రం ఇప్పటికే 15 వందల మందిపై బైండోవర్ కేసులు ఫైల్ చేశారు. భారీగా కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అయినా సరే తగ్గేదే లేదంటున్నారు పందెంరాయుళ్లు. కోడి పందాలపై ఆంక్షలున్నా.. ఆదేశాలున్నా బరులు గీసేశారు. కాళ్లకి కత్తిగట్టి కోళ్లను రెడీ చేశారు.

# వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి మెడకు కొడుకు రూపంలో తాడు....!



నెల్లూరు: మేకపాటి కుటుంబాన్ని మరో వివాదం చుట్టుకుంది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గానికి ప్రతినిధ్యం వహిస్తోన్న వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిపై విడుదల చేసిన ఓ లేఖ సంచలనంగా మారింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కొడుకు వివాదం మరింత ముదురుతోంది. ఎమ్మెల్యే మేకపాటి తన తండ్రి అంటూ తాజాగా లేఖ విడుదల చేశారు శివచరణ్‌రెడ్డి. అయితే, ఆ బహిరంగ లేఖ ఇప్పుడు సామాజిక మాధ్యమాలను చుట్టేస్తోంది. లేఖతో పాటు, పాత ఫొటోలు కూడా చర్చకు కారణంగా మారుతున్నాయి. అయితే, శివచరణ్ రెడ్డి తన కొడుకు కాదని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడి చెప్తున్నారు. డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడనేది ఆయన ఆరోపణ.. శివచరణ్‌తో సంబంధంలేదని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించి మరిన్ని ఆధారాలు బయటపెట్టిన శివచరణ్.. తమ సొంత ఊరు కంప సముద్రంలో ఎవరిని అడిగినా వాస్తవం చెబుతారంటున్న శివచరణ్ రెడ్డి తెలిపారు. తన సర్టిఫికెట్లన్నింటిలో మేకపాటి పేరు ఉందని ఆధారాలు చూపిస్తున్నారు శివచరణ్. ఇటీవల తనకి కుమారుడే లేడని చంద్రశేఖర్ రెడ్డి చెప్పడంపై తన లేఖ ద్వారా అభ్యంతరం వ్యక్తం చేశాడు శివచరణ్‌రెడ్డి. మరి నేను ఎవ్వరిని అంటూ లేఖలో ప్రశ్నించాడు. చదువుకి ఫీజులు చెల్లించడంతో బాధ్యత తీరుతుందా? అంటూ సూటి ప్రశ్నలు సంధించాడు. ఇక, తన తల్లి తర్వాత పరిచయమైన ఆమెని సమాజానికి పరిచయం చేశావంటూ పేర్కొన్నారు శివచరణ్ రెడ్డి. కుమారుడిగా తనని ఒప్పుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నాడు శివచరణ్ రెడ్డి. అయితే, ఈ బహిరంగ లేఖపై ఇప్పటి వరకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదు.. ఆయన ఎలా స్పందిస్తారు? అనే విషయం ఆసక్తికరంగా మారగా.. ఈ వ్యవహారం మాత్రం ఇప్పుడు మేకపాటి కుటుంబంలో కలకలం రేపుతోంది.

## ఈనెల 12 నుంచి 18 వరకు.. సంక్రాంతి సెలవులు

అమరావతి,: సంక్రాంతి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. మొదటిగా జనవరి 11 నుంచి 16వ తేదీ వరకు ఆరురోజుల పాటు సెలవులు ఉంటాయని ప్రకటించింది. అయితే మరీ ఆరు రోజులే అంటే సరిపోవని, అదీ కాక విద్యార్థులు 17వ తారీఖు క్లాసులకు రావాలంటే దూర ప్రాంతాలకు వెళ్లిన వారు కనుమ రోజే బయల్దేరాల్సి ఉంటుందని, ఇది ఇబ్బందిగా ఉంటుందని పలు ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు విజ్ఞప్తి చేశాయి. దీంతో సెలవుల షెడ్యూల్‌ను మార్చారు. ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులుగా ప్రకటించారు.

## "భగవద్గీతను ఆదర్శంగా తీసుకొనే ఈ యాత్ర.. ఉత్తర భారతంలోనూ ఆదరణ"



హర్యానా: భారత్ జోడో యాత్ర తనకు ఓ తపస్సులాంటిదన్నారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్. యాత్రకు హర్యానాలో ఊహించినదానికంటే ఎక్కువ స్పందన ప్రజల నుంచి వస్తోందని అన్నారు. యాత్ర నుంచి తాను ఎటువంటి రాజకీయ లబ్ధిని ఆశించడం లేదని స్పష్టం చేశారు. వేలాదిమంది ప్రజలు తమ అభిప్రాయాలను తనతో పంచుకున్నారని తెలిపారు రాహుల్. ఉత్తరభారతంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని రాహుల్ స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లోనే ప్రజల నుంచి స్పందన లభిస్తుందని అన్నారని , కాని ఉత్తర భారతం లోనే ఎక్కువ స్పందన లభిస్తోందని అన్నారు రాహుల్."దక్షిణాదిలో యాత్రకు స్పందన ఉంది కానీ మహారాష్ట్రకు రాగానే రెస్పాన్స్ ఉండదని అన్నారు. కాని దక్షిణాది రాష్ట్రాల కంటే మహారాష్ట్రలో ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. మహారాష్ట్ర బాగుంది కాని హిందీ బెల్ట్‌లో బాగుండదని అన్నారు. కాని మధ్యప్రదేశ్‌లో ప్రవేశించాక బ్రహ్మాండమైన స్పందన లభించింది. హర్యానాలో బీజేపీ హర్యానాలో బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పటికి ప్రజలు బాగా ఆశీర్వదించారు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## ముఖ ఆధారిత హాజరుతో ఇబ్బంది పెట్టొద్దు



కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఉద్యోగులపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చే విధంగా ఉన్నాయని ఎపి అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉద్యోగులు పనిచేయడం లేదంటూ ఫ్లయింగ్ స్క్వాడ్‌ల పేరుతో తనిఖీలు చేయించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతనైతే ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో ఎపి అమరావతి జెఎసి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 5న కర్నూలులో నిర్వహించే అమరావతి జెఎసి రాష్ట్ర మూడవ వార్షికోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగులు సరిగ్గా పని చేయడంలేదని ప్రభుత్వం భావించడం సరికాదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు పేదలకు పూర్తి స్థాయిలో అందుతున్నాయంటే అందుకు ఉద్యోగులే కారణమన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ముఖ ఆధారిత హాజరు పేరుతో ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. దీనినే ఉద్యోగుల జీతాలకు ముడి పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ విధానం ఆమోదయోగ్యం కాదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్ రెండూ నష్టదాయకమని తెలిపారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. వచ్చే నెల ఐదున జరిగే అమరావతి జెఎసి వార్షికోత్సవ సభకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు తరలిరావాలని కోరారు. సమావేశంలో అమరావతి జెఎసి జిల్లా చైర్మన్ గిరికుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, నాగరమణయ్య మద్దిలేటి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాట తప్పకూడదు : యుటిఎఫ్

5కె వాక్ లో యుటిఎఫ్ నాయకులు




కడప :ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లు దండుకునే విధంగా సిపిఎస్ రద్దు చేస్తానంటూ పాదయాత్రలో అడుగున హామీలు గుప్పించి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సిపిఎస్ రద్దు ఊసెత్తకపోవడం శోచనీయమని, ఆయన మాట తప్పకూడదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌ఎసి అభ్యర్థి పోతుల నాగరాజుకు మద్దతుగా ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో 5 కె వాక్ నిర్వ హించారు. ముఖ్యమంత్రి వచ్చిన హామీ నెరవేర్చకుండా ఇంత మోసపూరితంగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయ బద్ధమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి అనుగుణంగా సిపిఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తూంటే దుర్మార్గంగా జిపిఎస్ అనే కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి పావులు కదుపుతున్నదని విమర్శించారు. (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# విదేశీ వర్సిటీలు భారత్‌కు రావడం సాధ్యమేనా?


ఫారిన్ యూనివర్సిటీలు భారత్‌కు వచ్చేస్తాయని కేంద్రం తీపి కబురు అందించింది. ఆక్స్‌ఫర్డ్ లాంటి యూనివర్సిటీలు ఇక్కడ క్యాంపస్‌లు పెట్టుకునేందుకు లైన్ క్లియర్ చేస్తున్నట్టూ వెల్లడించింది. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా...విద్యను అంతర్జాతీయం చేస్తామని మోడీ సర్కార్ హామీ ఇచ్చింది. అందుకు తగ్గట్టుగానే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇది చాలా మంచి విషయమే అయినా....సాధ్యపడుతుందా లేదా అన్న విషయమూ చర్చించుకోవాలి. సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తే... మొట్టమొదటగా చర్చకు వస్తున్న అంశం..."నిధుల సమీకరణ". సాధారంగా...విదేశీ యూనివర్సిటీలకు స్థానిక ప్రభుత్వాలు,బడా బడా కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు పెద్ద ఎత్తున ఫండ్స్ ఇస్తారు. అందుకే ఆ స్థాయిలో విద్యార్థులకు సౌకర్యాలు అందించగలుగుతున్నాయి. స్థానికంగా ఓ బ్రాండ్‌గా ఎదుగుతున్నాయి. అయితే... భారత్‌లో అవే యూనివర్సిటీలకు ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి నిధులు అందుతాయా..? అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. స్టేక్‌హోల్డర్స్ కూడా యూనివర్సిటీలకు ఆ స్థాయిలో ఫండింగ్ ఇస్తారా అన్నదీ అనుమానమే అంటున్నారు విశ్లేషకులు. ఇది మొదటి అడ్డంకిగా మారే అవకాశముంది. ఇదే సమయంలో ఖతార్ గురించి చర్చించుకోవాలి. ఖతార్‌లో



యూనివర్సిటీలు. సంస్థ 1995లో ప్రారంభమైంది. ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే అప్పట్లో దీన్ని స్థాపించారు. ఈ సంస్థకు పెద్ద ఎత్తున ఫండ్స్ వస్తాయి. ప్రభుత్వం కూడా సపోర్ట్ చేస్తుంది. ఇదొక్కటే కాదు. ఖతార్ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలకు భారీ ఎత్తున నిధులు అందిస్తుంది. ఇప్పుడా దేశంలో వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీ, టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ, జార్జ్ టౌన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫారిన్ సర్వీస్, యూనివర్సిటీ కాలేజ్ లండన్ లాంటి పెద్ద పెద్ద వర్సిటీలు ఉన్నాయి. ఎడ్యుకేషన్ సిటీగా పిలుచుకునే దోహాలో ఈ అన్ని యూనివర్సిటీలకు భారీ క్యాంపస్‌లు ఉన్నాయి. ఇక న్యూయార్క్ యూనివర్సిటీకి కూడా ప్రపంచవ్యాప్తంగా క్యాంపస్‌లు ఉన్నాయి. 2007లో అబుదాబిలో ఈ వర్సిటీ ఏర్పాటు చేశారు. యూఏఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వమే నిధులు అందిస్తోంది కూడా. చైనాలోని షాంఘైలోనూ న్యూయార్క్ యూనివర్సిటీ అందుబాటులో ఉంది. సింగపూర్‌లో యేల్ యూనివర్సిటీని నెలకొల్పారు. సింగపూర్ ప్రభుత్వం కూడా యూనివర్సిటీలకు భారీగా నిధులు అందిస్తూ ఉంటుంది. ఇవన్నీ దాదాపు అమెరికాకు చెందిన యూనివర్సిటీలే. లోకల్ అథారిటీస్ మద్దతు లేకుండా అవి ఎక్కువ కాలం పాటు కొనసాగలేవు. భారత్‌లో ఇది సాధ్యమా అన్నది చర్చించాలంటే...గతంలో కొందరు నిపుణులు చేసిన వ్యాఖ్యల్ని గుర్తు చేసుకోవాలి. విద్యారంగంలో అతి పెద్ద సంస్థగా భావించే సెంట్రల్ స్క్వైర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆశిష్ ధావన్ రెండేళ్ల క్రితమే దీనిపై తన అభిప్రాయం పంచుకున్నారు. "విదేశీ వర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసే అవకాశాలు చాలా తక్కువ. మధ్యప్రాశ్చ్యంలోని ధనిక దేశాలు మాత్రమే అలాంటి యూనివర్సిటీల నిర్వహణను కొనసాగించగలిగాయి. ఉన్నత చదువులు అనగానే భారత్‌లోని యువతీ యువకులు వెంటనే అబ్రాడ్‌కు వెళ్లిపోవాలని అనుకుంటారు. అబ్రాడ్ ఎడ్యుకేషన్‌కు డిమాండ్ కూడా బాగానే ఉంది. అందుకోసం ప్రత్యేకంగా కన్సల్టెన్సీలు కూడా వెలిశాయి. ఫారిన్ యూనివర్సిటీల్లో బెస్ట్ ఏంటి అనగానే... అందరూ ఆక్స్‌ఫర్డ్ గురించే చెబుతారు. ఆ తరవాత యేల్, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలకూ చాలా మంది అప్లై చేస్తుంటారు. అయితే...ఈ యూనివర్సిటీల్లో చదువుకోడానికి ఇకపై విదేశాలకు వెళ్లాల్సిన పని లేదని అంటోంది కేంద్రం. ఆయా యూనివర్సిటీల క్యాంపస్‌లను భారత్‌లోనే ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంటే...ఇక్కడే చదువుకుని ఆయా వర్సిటీల పట్టాలు అందుకునే అవకాశముంటుంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకుని...ఆయా వర్సిటీల క్యాంపస్‌లు భారత్‌లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారట.ఇప్పటికే దీనిపై ఓ ముసాయిదా తయారు చేసింది. ప్రజల ఫీడ్‌బ్యాక్ కోసం ఈ డ్రాఫ్ట్ రూపొందించింది. అంతా సవ్యంగా జరిగితే...ఆ యూనివర్సిటీలు క్యాంపస్‌లు భారత్‌లోనే రెడీ అయిపోతాయి. "స్థానికంగా క్యాంపస్‌లు ఏర్పాటు చేసే ఫారిన్ యూనివర్సిటీలు..అడ్మిషన్‌లు, ఫీజులు, స్కాలర్‌షిప్స్ తదితర విషయాల్లో స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటాయిఅంతే కాదు. ఆయా దేశాలు నిధులు అందిస్తామని పూచీకత్తు ఇచ్చాయి. అందుకే అంత ధైర్యంగా ఆయా వర్సిటీలు క్యాంపస్‌లు ఏర్పాటు చేశాయి. భారత ప్రభుత్వం ఆ పూచీకత్తు ఇచ్చేందుకు అంగీకరించక పోవచ్చు" అని అన్నారు. నిజానికి పలు యూనివర్సిటీలు ఇప్పటికే ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. పలు చోట్ల ప్రభుత్వాలు బడ్జెట్‌లో కోత విధిస్తున్నాయి. ఇలాంటి సమయంలో నిధుల గురించి ఆలోచించకుండా భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయా అన్న అనుమానమూ వ్యక్తం చేస్తున్నారు పలువురు నిపుణులు. ఒక్కసారి క్యాంపస్ ఏర్పాటయ్యాక...బ్రాండ్‌కు తగ్గట్టుగానే మెయింటేన్ చేయాలని చూస్తాయి ఆయా వర్సిటీలు. స్థానిక ప్రభుత్వాల నుంచి సపోర్ట్ ఆశిస్తాయి. ఇది అన్ని చోట్లా అందితేనే ఎక్కువ కాలం పాటు మనగలుగుతాయి. అయితే...ఇది సాధ్యం కాదు అని కచ్చితంగా చెప్పలేం కూడా. మోడీ సర్కార్ ఎలాంటి వ్యూహాలతో సంప్రదింపులు జరుపుతోంది అన్నది తెలియాల్సి ఉంది. ఏదో ఓ విషయంలో ఆయా వర్సిటీలకు భరోసా ఇవ్వగలిగితే "నిపుణుల హబ్'' అయిన భారత్‌కు రావడానికి ఆయా వర్సిటీలకు ఎలాంటి అభ్యంతరాలు ఉండకపోవచ్చు.

# కన్నాకు ఆదరణ... వీర్రాజు కినుక?





కాకినాడ జనవరి 8 : కన్నా లక్ష్మీనారాయణ బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు. కన్నా తర్వాత ఆ పదవి సోము వీర్రాజుకి లభించింది. పార్టీలో ఇద్దరు ఎడ్డెం అంటే తెడ్డెం అనుకునే పరిస్థితి. వారం కిందట ఫ్యామిలీతో కలిసి కాకినాడ జిల్లాకు వచ్చారు కన్నా లక్ష్మీనారాయణ. దైవ దర్శనం చేసుకున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. కన్నా పర్యటనలో బాగానే ఇన్వాల్వ్ అయిపోయారట జిల్లా బిజెపి నేతలు. గౌరవ మర్యాదలు ఇస్తు మాజీ అధ్యక్షుడికి స్వాగతం చెప్పారట. ఈ విషయం తెలిసినప్పటి నుంచి సోము వీర్రాజు నిప్పులపై ఉన్నట్టు సమాచారం. ఇందుకు కారణాలు లేకపోలేదట. రెండు నెలల క్రితం వీర్రాజును ఉద్దేశించి కన్నా చేసిన వ్యాఖ్యలేనని చెబుతున్నారు. సోము వీర్రాజు వల్లే పార్టీ ఎదగడం లేదని.. మిత్రపక్షం జనసేనను సరిగా డీల్ చేయడం లేదని కన్నా ఆరోపించారు. ఆ వ్యవహారంపై సోము వీర్రాజు స్పందించలేదు. అంతా బీజేపీ అధిష్ఠానం చూసుకుంటుందని.. ఏం చేయాలో తనకు తెలుసని సమాధానం దాటవేశారు. నెల క్రితం జనసేన నేత నాదెండ్ల మనోహర్ వెళ్లి కన్నాతో భేటీ అయ్యారు. ఆ సమావేశంపై రెండు పార్టీల్లోనూ చర్చ సాగింది. నాదెండ్ల కన్నాను ఎందుకు కలిశారో బయటకు రాలేదు. ఆ భేటీపై కన్నా పార్టీ పెద్దలకు చెప్పారో లేదో తెలియదు. ఇంతలో కన్నా కాకినాడ జిల్లా పర్యటన తెరమీదకు వచ్చింది. రెండు రోజుల కిందట కాకినాడ జిల్లా బిజెపి పదాధికారుల సమావేశం జగ్గంపేటలో జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్న వీర్రాజు.. కన్నా పర్యటనలో జిల్లా లీడర్ల అత్యుత్సాహం ప్రదర్శించారని సీరియస్ అయ్యారట. ప్రైవేట్ కార్యక్రమంలో ఆ స్థాయిలో శృతి కలపడం అవసరమా అని గట్టిగానే కౌంటర్ ఇచ్చారట వీర్రాజు. ఒకవేళ మీకు గాని, కన్నాకు గాని బీజేపీపై అంత ప్రేమ ఉంటే ఒక పార్టీ కార్యక్రమం లేదా ప్రెస్‌మీట్ పెట్టించొచ్చు కదా అని చెప్పారట.జిల్లా నేతలు ఒకరిద్దరు వీర్రాజుకు సర్ది చెప్పడానికి ప్రయత్నించారట. పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు హోదాలో కన్నాను గౌరవించామని.. తమకు ఎటువంటి పర్సనల్ ఇంట్రెస్ట్ లేదని అన్నారట. దాంతో వీర్రాజు మరింత రుసరసలాడినట్టు తెలుస్తోంది. మీరు చిన్నపిల్లలు కాదు. 'పార్టీలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. ఏం తెలియనట్టు కథలు చెప్పొద్దు' అని ఆగ్రహం వ్యక్తం చేశారట వీర్రాజు. అక్కడితో ఊరుకుంటే పర్వాలేదు. 'కన్నా పార్టీలో ఉంటారు లేదో.. మీకు తెలియదా' అని వీర్రాజు ఎదురు ప్రశ్నించారట. 'ఎవరి అజెండా ఏంటో అర్థం అవుతుంది కదా' అని కస్సు బుస్సు లాడారట. కన్నా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జిల్లాలో పదవులు చేపట్టిన నేతలు బీజేపీలో ఉంటారా పోతారా అని వీర్రాజు ఆరా తీశారట. పైగా రాష్ట్రంలోనే ఎక్కడా లేనట్టు తన సొంత ఉమ్మడి జిల్లాలోనే ఇలా జరిగిందేంటా అని అగ్గి మీద గుగ్గిలం అయ్యారట వీర్రాజు. పిక్చర్ క్లియర్‌గా కనిపిస్తున్నా.. గీత దాటి ఎందుకు ప్రవర్తించారు? కన్నాతో అంత రాసుకు పూసుకుని తిరగడం అవసరమా? అని వీర్రాజు ప్రశ్నించినట్టు టాక్ నడుస్తుంది. ఎవరైనా పార్టీ విధానాలకు కట్టుబడి ఉండాలని.. పార్టీ ప్రోగ్రాంలో పాల్గొంటే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని తెగేసి చెప్పేశారట వీర్రాజు.మొత్తానికి సొంత జిల్లాలో కన్నాకు ఇచ్చిన ఆతిథ్యంతో గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టు అయిందట సోము వీర్రాజు పరిస్థితి. ఇప్పటివరకు ఓపిక పట్టిన ఆయన ఒక్కసారిగా ఓపెన్ అయిననట్టు చెవులు కొరుక్కుంటున్నారు. మరి మాజీ చీఫ్.. ప్రస్తుత చీఫ్ మధ్య రాజుకున్న ఈ వ్యవహారం రానున్న రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# ఏపీని మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

**ఎన్నికలపై తరువాత చర్చలు..**

ఎన్నికలు, పొత్తులపై తరువాత చర్చిస్తామని చెప్పారు చంద్రబాబు. అన్ని పార్టీలు,సంఘాలు కలిసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో చాలా పొత్తులు పెట్టుకుంటామని, రాజకీయ సమీకరణలు ఎప్పుడూ ఒకేలా ఉండవన్నారు. 2009లో టీఆర్ఎస్ తోనే పొత్తుపెట్టుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు..ఏది ఎప్పుడు చేయాలనేదానిపై వ్యూహాలుంటాయని పేర్కొన్నారు.

**పవన్ కామెంట్స్..**

'రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్నారు. ఇప్పటికే ప్రజాస్వామ్య పరిరక్షణ వేదికను ఏర్పాటు చేశాం. మళ్లీ ఏపీ అభివృద్ధిని పట్టాలెక్కించే బాధ్యత తీసుకుంటాం. ఈ రోజు కేవలం జీవోనెంబర్-1పై మాత్రమే చర్చించాం. రాష్ట్రంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయద్దని ప్రభుత్వం చెప్పింది. కానీ, జగన్ పుట్టిన రోజున మాత్రం అన్ని చోట్లా ఫ్లెక్సీలు పెట్టారు. కోవిడ్ సమయంలోనూ ఫంక్షన్లు చేశారు. జనాన్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత పోలీసులదే. సెక్యూరిటీ ఫెయిల్యూర్ వల్లే కందుకూరు, గుంటూరు ఘటనలు చోటు చేసుకున్నాయి. వైసీపీ సంక్షేమ పథకాలు ప్రజలకు నిజంగా అందితే.. గుంటూరు సభకు అంత మంది ఎందుకు వచ్చారు? వైసీపీ అరాచకాలపై బీజేపీతోనూ చర్చిస్తాం. వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వం. వైసీపీ నేతలు వారి పాచినోటితో అంతకన్నా ఏం మాట్లాడుతారు. నేను అడుగు తీసి అడుగేస్తే వాళ్లకు ఇబ్బంది అవుతుంది. నేను వారాహి బండి తీసుకుంటే వాళ్లకు ఏంటి ఇబ్బంది? వాళ్లు మాత్రం కోట్లరూపాయలతో వెహికిల్స్ తీసుకోవచ్చా?' వైసీపీ నేతలపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు పవన్.

**ఏపీలోకి బీఆర్ఎస్ ఎంట్రీని స్వాగతించిన పవన్..**

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి బీఆర్ఎస్ ఎంట్రీపై జనసేనాని పవన్ స్పందించారు. బీఆర్ఎస్ రాకను ఆయన స్వాగతించారు. భారత రాజ్యాంగం ప్రకారం.. వారికి స్వేచ్ఛ ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని అన్నారు పవన్.

## వైసీపీకి పదవుల నామ సంవత్సరం



విజయవాడ ,జనవరి 8 : 2023 సంవత్సరం వైసీపీ నేతలకు పండగే. ఎందుకంటే వరసగా పదవులు వారిని వరించబోతున్నాయి. ఈ ఏడాది వైసీ?పీకి పదవుల నామ సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 23 ఎమ్మెల్సీ పోస్టులు ఈ ఏడాది ఖాళీ అవుతున్నాయి. వాటిలో సింహభాగం వైసీపీ నేతలకే దక్కనున్నాయి. దీంతో వైసీపీ నేతల్లో జోష్ పెరిగింది. ఇందుకు కారణమూ లేకపోలేదు. 2023 లో ఎమ్మెల్సీగా ఎన్నికయితే 2029 వరకూ పదవిలో కొనసాగే వీలుంది. అంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడినా, గెలిచినా తమకు వచ్చే నష్టమేమీ లేదు. తమ పదవీకాలం పూర్తయ్యే సమయానికి మళ్లీ 2029 ఎన్నికలు వచ్చేస్తాయి.అందుకే ఈ పోస్టులన్నింటికీ యమ డిమాండ్ ఏర్పడింది. ముఖ్యమంత్రి జగన్‌ను నేరుగా కలుసుకోలేకపోతున్న నేతలు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిలను కలసి తమ గోడును నేతలు వెళ్లబోసుకుంటున్నారు. తమ బయోడేటాలను ఇస్తున్నారు. అయితే ఫైనల్ గా జగన్ నిర్ణయంపైనే ఆధారపడి పదవుల నియామకం జరుగుతుంది. ఎన్నికలకు ఇంకా ఏడాది మాత్రమే గడువు ఉండటంతో జగన్ కూడా సామాజికవర్గాలను పరిగణనలోకి తీసుకోనున్నారు ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటా, స్థానికసంస్థల కోటా కింద ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ మూడు విభాగాల్లో వైసీపీకి డోకా లేదు. శాసనసభలో ఎటూ వైసీపీదే ఆధిపత్యం కాబట్టి ఎమ్మెల్యేల కోటాలో భర్తీ కానున్న ఏడు ఎమ్మెల్సీల స్థానాలు వైసీపీకే ఖచ్చితంగా దక్కనున్నాయి. ఇక గవర్నర్ కోటాలో రెండు స్థానాలు భర్తీ అవ్వాల్సి ఉంది. ఈ రెండు కూడా వైసీపీ ఖాతాలోకేనని వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇక స్థానిక సంస్థల కోటా కింద తొమ్మిది స్థానాలు ఫిలప్ కావాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో వైసీపీ పూర్తి స్థాయి మెజారిటీ ఉంది కాబట్టి తొమ్మిది కూడా వైసీపీ నేతలకే దక్కనున్నాయి. అంటే 18 ఎమ్మెల్సీ పోస్టులు ఈ ఏడాది వైసీపీకి దక్కనున్నాయి. ఇక గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో మాత్రం పోటీ జరుగుతుంది. అక్కడ పోటీ తప్పదు. ఆ ఎన్నికల్లో గెలవాల్సి ఉంటుంది. ఈ ఏడాది మార్చి నాటికి 14, మే నాటికి ఏడు, జులై నాటికి రెండు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అవుతున్నాయి. గవర్నర్ కోటాలో ఉన్న చడిపిరాళ్ల శివనాథరెడ్డి, ఎన్ఎండీ ఫరూక్ పదవీ విరమణ చేస్తున్నారు. ఎమ్మెల్యే కోటా కింది గంగుల ప్రభాకర్ రెడ్డి, డొక్కా మాణిక్యవర ప్రసాద్, పీవీవీ సూర్యనారాయణ రాజు, పోతుల సునీత, చల్లా భగీరథ రెడ్డి, నారా లోకేష్, బచ్చుల అర్జునుడు ఉన్నారు. స్థానిక సంస్థల కోటా నుంచి బీటెక్ రవి, దీపక్ రెడ్డి, బీఎన్ రాజనరసింహులు, అంగర రామ్మోహన్, ఎంవీ సత్యనారాయణ రాజు, చిక్కాల రామచంద్రారావు, శత్రుచర్ల విజయరామరాజు, కేఈ ప్రభాకర్, వాకాటి నారాయణ రెడ్డిలు ఉన్నారు. వీరిలో వాకాటి నారాయణరెడ్డి మినహా అన్నీ టీడీపీకి చెందిన వారే. అయితే ఈసారి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొందరికి అవకాశం దక్కకపోవచ్చు. ప్రధానంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ లాంటివారికి వచ్చేఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చే ఆలోచన ఉంటే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వరు. చల్లా భగీరథ రెడ్డి కుటుంబానికి ఇస్తే ఇవ్వొచ్చు. లేకుంటే లేదు. కడప, అనంతపురం, చిత్తూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, నెల్లూరు, కర్నూలు నేతలకు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ పదవులు దక్కే అవకాశముంది. అయితే ఎవరు అదృష్టవంతులనేది త్వరలోనే తేల్చనున్నారు. ఎమ్మెల్సీ పదవులు భారీసంఖ్యలో ఈ ఏడాది భర్తీ కానుండటంతో వైసీపీ నేతలు పెద్ద ఆశలే పెట్టుకున్నారు. ఇందులో యాభై శాతం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు కేటాయించే అవకాశముందని తెలుస్తోంది.

## ముఖ్యమంత్రి మాట తప్పకూడదు : యుటిఎఫ్

(మొదటి పేజీ తరువాయి)

పిఇటిస్ అండ్ ఎస్ఎ పిఇ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఒకరోజు పదవిలో ఉన్న నేటికీ పాత పెన్షన్ విధానాన్ని తీసుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో యుటిఎఫ్ తో కలిసి పోరాటాలు చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించేవరకు పోరాడుతామని ఆచరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మద్దతు ప్రకటించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్య మేరీ, రాస్త్రా కౌన్సిలర్ సుజాత రాణి, ట్రెజరర్ నర సింహారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుద ర్శన్, పిఈటిఅసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాజిద్, రమేష్ యాదవ్, యు టిఎఫ్ నాయకులు కిరణ్ కుమార్, బాబు, కరీముల్లా, శ్యాంసుందర్, దత్తు, అస్లాం, మధు, నరసింహారెడ్డి, శివశంకర్, వెంకటసుబ్బయ్య, దుగ్గిరెడ్డి, కేదా ర్నాథ్, రమణారెడ్డి, చెన్నకేశవ, గోపీనాథ్, అగ్గి రప్ప యాదవ్, ప్రకాష్, శివకు మార్ రాజు, శశిధర్, సుబ్బారెడ్డి, రఫీక్, మహేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఆపద్బాంధవుడు శ్యామ్ కిషోర్ నాయుడు



అవనిగడ్డ ప్రజాపాలన ప్రతినిధి: అనారోగ్య బాధితురాలికి రూ.6 వేల ఆర్థిక సాయంఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు శ్యామ్ కిషోర్ నాయుడు అని వైసిపి జిల్లా కార్యదర్శి కొండవీటి కృష్ణమూర్తి అన్నారు.శ్రీకాకుళం గ్రామానికి చెందిన తానేటి రమణ పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని కొండవీటి కృష్ణమూర్తి ద్వారా తెలుసుకున్న అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం తానేటి రమణ పరిస్థితి గమనించి చలించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6 వేల నగదు సహాయాన్ని రమణ కుటుంబ సభ్యులకు అందజేశారు. పూర్తిగా మంచానికే పరిమితమై మాట్లాడలేని స్థితిలో ఉన్న రమణను ఆదుకున్న శ్యామ్ కిషోర్ నాయుడుకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అవ్వా తాతల పై జగన్ కక్షగట్టి పింఛన్ల తొలగింపు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 8. (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో ఎనిమిది వేల పెన్షన్లు,నరసరావుపేట నియోజకవర్గంలో వందలాది మంది అవ్వా, తాతల పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షగట్టి పింఛన్లు తొలగిస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.శనివారం నరసరావుపేట పట్టణంలోని 31వార్డ్ పాతూరులో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే తొలగించిన పింఛన్లు అన్నీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.కలెక్టర్ స్పందన కార్యక్రమంలో పెన్షన్ల మీద ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నరసరావుపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భ్రష్టు పట్టించారని మండిపడ్డారు.పట్టణంలో ఇంటింటికీ మంచినీటి సౌకర్యం తెచ్చిన ఘనత టీడీపీదేనన్నారు.వైసీపీది నవరత్నాలు కాదని,నవ మోసాలని ఎద్దేవా చేశారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చేసిందేమిటో చెప్పాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మడక శివప్రసాదరావు,చింత రవికుమార్,పూజల చౌదయ్యా,ఎస్.వి.ఆర్,చలపతిరావు మాస్టర్,రాంబాబు, భాష, వేణు, కడియం కోటీసుబ్బారావు,కొవ్వూరి బాబు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అధ్యక్షులు మునిశేఖర్




శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా, ఏర్పేడు మండలం రాజులపాళ్యెం %ాు% కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు రష్ హాస్పిటల్స్ అధినేత గౌరవ నీయులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి చేతుల మీదుగా అందజేసామని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు, రష్ హాస్పిటల్స్ అధినేత డా??. సిపాయి సుబ్రమణ్యం గారికి యువనేస్తం తరపున తరపున స్వాగతం పలికి, అలాగే విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా అమల గారికి మిక్సీ, రెండవ బహుమతిగా అఖిల గారికి గ్యాస్ స్టవ్ మరియు మూడవ బహుమతిగా పాపమ్మ కి రైస్ కుక్కర్ బహుకరించడంతో పాటు, ప్రోత్సాహకంగా నాల్గోవ బహుమతి శోభన కి వెయ్యి రూపాయలు, అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న 70 మంది మహిళలకు కారియర్ బాక్స్ ని అందజేసి, ప్రోత్సహించినందుకు డా??. సిపాయి సుబ్రమణ్యం గారికి యువనేస్తం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవనీయులు డా. సిపాయి సుబ్రమణ్యం గారు మాట్లాడుతూ యువనేస్తం అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. అలాగే గిరిజన కాలనీలలో ఉన్న వారందరూ ఆర్థికంగా ఎదగాలనేదే తన ఆకాంక్షని, ముఖ్యంగా పిల్లలందరూ ఉన్నత చదువులు చదువుకుంటే తద్వారా మంచి ఉద్యోగం సంపాదించి, ఆర్థికంగా రాణించగలరని, అలాగే తమ రష్ హాస్పిటల్ తరపున యువనేస్తం ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం ఉన్న అన్ని %ాు% కాలనీలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తిరుమల రెడ్డినేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ మండల అధ్యక్షుడు రాజుల పాలెం రమేష్ ,న్యాయవాది మురళి,న్యాయవాది హిమబిందు, యువనేస్తం కన్వీనర్ హనుమంత్ నాయక్, కార్యదర్శి జస్వంత్, యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వినోద్, కోశాధికారి మునెమ్మ, మునిరెడ్డి,తిరుపాల్,మునిభూషన్,శ్రీహరి, మహేష్, దస్తగిరి, వైష్ణవి, మమత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 111వ రోజున ఎమ్మెల్యే గోపిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డికి ప్రజలు నీరాజనం

### ఇది పేదల ప్రభుత్వం....... ఇది జగనన్న ప్రభుత్వం

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట జనవరి 8.(ప్రజాపాలన ప్రతినిధి): ఇది పేదల ప్రభుత్వం... జగనన్న ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు , పమిడిమర్రు గ్రామంలో ప్రతి సమస్య ను వెంటనే పరిష్కరిస్తా అని చూస్తే తాగమని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సాయంత్రం నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామంలో పర్యటించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామం కు విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ వాసులు ఘన స్వాగతం పలికారు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి..మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు.మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 90 లక్షల రూపాయలతో జీన జీవన మిషన్ ద్వారా ప్రతి గడపకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని అన్నారు .ఇప్పటికే గత మూడున్నర సంవత్సరాలుగా గ్రామంలో ఐదు కోట్ల 83 లక్షలతో సంక్షేమ పథకాలు అందించామని అన్నారు .ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గ్రామంలో ప్రజలకు అమ్మఒడి, విద్యా దీవెన, ఆసరా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అందించమని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు . 27 లక్షల రూపాయలతో పంచాయతీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇళ్ల పటల కోసం గతంలో 70 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని ఇప్పుడు 200 మంది స్థలాల కోసం అప్లై చేసుకున్నారని మొత్తం 270 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలోని 8 ఎకరాల పొలాన్ని కొని 270 మందికి ఇల్లు పట్టాలి ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. గ్రామం నుండి నరసరావుపేట పోటుకు జేఎన్టీయూ మీదుగా ఐదు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.







## నిన్నటి రోజు ప్రజా పాలన పత్రికలో వచ్చిన నీరు లేక ప్రజల్లో అవస్థత కథనానికి స్పందించిన అధికారులు

### సచివాలయం కన్వీనర్ల ఆధ్వర్యంలో బోర్లు రిపేర్



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :తిరుపతి జిల్లా గూడూరు మునిసిపల్ పరిధిలో ని గాంధీనగర్ లో వారం రోజులు క్రితం బోర్లు పనిచేయకపోవడం తో రిపేర్ కి ఇవ్వడం జరిగింది. ప్రజలు తాగునీటికి కష్టాలు పడుతున్నారని సోషల్ మీడియా, పత్రికలలో రావడం జరిగింది. సచివాలయం కన్వీనర్ లు విద్యాసాగర్, మురళి లు ఇద్దరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోర్లు రిపేర్ చేసేలా అధికారులపై ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. ఈరోజు పొద్దున్నే 9గంటలకు బోర్లు ను రిపేర్ చేసి ప్రజలకు తాగునీరు అందిస్తున్నట్లు సచివాలయం కన్వీనర్ లు విద్యాసాగర్, మురళి లు తెలియజేసారు. గాంధీనగర్ లో ఎటువంటి సమస్యలు వున్నా త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా చూస్తామని అది తమ బాధ్యత అని అన్నారు. బోర్లు రిపేర్ అయ్యేదాకా దగ్గరుండి పరిశీలించి న సచివాలయం కన్వీనర్ లు.ప్రజలు బాధ లను అర్థం చేసుకొని బోర్లు ను రిపేర్ చేయించి ప్రజలకు త్రాగునీటిని మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు సచివాలయం కన్వీనర్ లు విద్యాసాగర్, మురళి లు తెలియజేసారు.

## అంత గుడిపాడు జిల్లా పరిషత్తు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం 1988-93 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు పాఠశాల మొత్తం కలయతిరిగి తరగతిగదులలో ఉపాధ్యాయులతో గడిపిన మధురక్షణాలను నెమరు వేసుకొన్నారు. ఆనాటి స్కూల్ లో తమతోటి స్నేహితులతో తరగతి గదులలో, గ్రౌండ్ లో జరిగిన జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సరదగా గడిపారు. పూర్వ విద్యార్థులు ఒక్కరిపై ఒక్కరు జోక్స్ వేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని చంద్రబాబు కాళ్ళ దగ్గర తాకట్టు పెడుతున్నాడు: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 8 . (ప్రజాపాలన ప్రతినిధి. )పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నాడని కాపు సోదరులు జనసేన అభిమానులు ఒక్కసారి ఆలోచించాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాపు సోదరులను జనసేన అభిమానులను కార్యకర్తలను పవన్ కళ్యాణ్ మోసం చేస్తున్నాడు అని అన్నారు. 2014 ఎన్నికలలో జనసేన, బిజెపి పార్టీ ల తో మద్దతుతో తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని అన్నారు. 2019లో కూడా ఇలాంటి గవర్నమెంట్ కోసం పవన్ కళ్యాణ్ విడిగా పోటీ చేపించాడు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలుస్తున్నారు అని అనటం తప్పని వాళ్ళిద్దరూ కలిసే ఉన్నారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చెబుతున్నది కూడా అదేనని చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. వైయస్ ప్రభుత్వం కాపులకు పెద్దపీట వేసిందని అన్నారు. మంత్రి పదవులలో నలుగురికి కాపులకు మంత్రి పదవులు కట్టబెట్టిందని అన్నారు . కాపు నేస్తం ద్వారా కాపు సోదరులకు మూడున్నర లక్ష మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. జగన్ ప్రభుత్వం కాపులకు అండగా ఉందని అన్నారు. వైయస్ ప్రభుత్వం రెడ్ల ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని రెడ్డి కులస్తులకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే కాపులకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చామని అన్నారు. జనసేన నాయకులు గాని కార్యకర్తలు గాని ఆలోచించాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కి ముఖ్యమంత్రి పదవి ఇస్తాడా అని అన్నారు. చంద్రబాబు మోసపూరిత మాటలతో ప్రజల మోసం చేస్తున్నారని అదేవిధంగా జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులు కూడా మోసం చేస్తున్నాడని విమర్శించారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 09, జనవరి 2023

# పాలస్తీనా ప్రయోజనాలకు భారత్ చెల్లు చీటీ

ఈ అంశంపై భారత్ వెనుకడుగు వేయడానికి కారణం ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక సంబంధాలకు ప్రాధాన్యత ఇస్తుండడమే. అందువల్లే పాలస్తీనా ప్రయోజనాల విషయంలో మెతక వైఖరి అనుసరిస్తోంది. ఇజ్రాయిల్‌తో మోడీ ప్రభుత్వానికి పెరుగుతున్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసిన విషయమే. గతంలో ప్రధానిగా వున్నపుడు నెతన్యాహు, మోడీకి చాలా సన్నిహితుడు. సైద్ధాంతికంగా వారిద్దరూ సహచరులే. పాలస్తీనియన్లు, అరబ్బుల పట్ల యూదు శతృత్వానికి ఆర్ఎస్ఎస్–బిజెపిలు అభిమానులు. అమెరికా ప్రణాళిక ప్రకారమే, పశ్చిమాసియా లోని ఐ2యు2 (భారత్, ఇజ్రాయిల్, యుఎఇ, అమెరికా) ఫోరంలో భారత్ చేరింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించడానికి ఒక రోజు ముందే నెతన్యాహు ప్రభుత్వం అధికార బాధ్యతలను చేపట్టింది. ఇక్కడ తీర్మానంపై ఓటింగ్‌లో భారత్ గైర్హాజరవడం అంటే నెతన్యాహు ప్రభుత్వం పట్ల సుహృద్భావాన్ని ప్రదర్శించడంగా చూడవచ్చు. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయిల్ చాలా కాలంగా ఆక్రమించుకుంటూ పోతుండడం వల్ల తలెత్తే చట్టపరమైన పర్యవసానాలపై అభిప్రాయాన్ని తెలియచేయాల్సిందిగా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఐసిజె) కోరుతూ డిసెంబరు 31, 2022న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చేపట్టిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. తీర్మానానికి 87 దేశాలు మద్దతు ఇవ్వగా, 26 దేశాలు వ్యతిరేకించాయి. భారత్ సహా 52 దేశాలు గైర్హాజరయ్యాయి. పవిత్ర నగరమైన జెరూసలేం ప్రతిపత్తిని, స్వభావాన్ని జనాభా కూర్పును మార్చడానికి ఉద్దేశించిన చర్యలతో సహా ఇజ్రాయిల్ ఆక్రమణ, సెటిల్‌మెంట్, కలుపుకోవడం వంటి చర్యల చట్టపరమైన పర్యవసానాల గురించి...అలాగే యూదు దురహంకార ఇజ్రాయిల్ చేపడుతున్న వివక్షాపూరిత చట్టాలు, చర్యల గురించి ఈ తీర్మానం పేర్కొంది. ఈ తీర్మానానికి ఓటు వేయకుండా వుండడం ద్వారా...పాలస్తీనా ప్రయోజనాలకు, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి గట్టిగా మద్దతిస్తూ చిరకాలంగా అనుసరిస్తూ వచ్చిన వైఖరిని నుంచి పక్కకు వైదొలగుతున్నట్టు భారత్ సంకేతాలు ఇచ్చింది. 1967లో యుద్ధం జరిగినప్పటి నుండి వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం, గాజా ప్రాంతాల్లో ఇజ్రాయిల్ ఆక్రమణ కొనసాగుతూ వస్తోంది. అప్పటి నుండి, ఈ ఆక్రమణ చర్యలకు అంతం పలకాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి పలుసార్లు తీర్మానాలు చేసినప్పటికీ, వెస్ట్ బ్యాంక్‌లో యూదు ఆవాసాల ఏర్పాటును ఇజ్రాయిల్ అదేపనిగా అనుమతిస్తూ వస్తోంది. తూర్పు జెరూసలేంలో పాలస్తీనా ఆవాస ప్రాంతాలను ధ్వంసం చేస్తూ, పూర్తిగా అక్కడ జనాభా పొందికను మార్చాలని చూస్తోంది. మొత్తంగా జెరూసలేం, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాల్లో నివసిస్తున్న పాలస్తీనియన్లను తరిమేయడమో లేదా ఇజ్రాయిలీ యేతర పౌరులుగా వర్ణ వివక్షకు గురి కావాల్సిందేనని ఒత్తిడి తీసుకురావడం ద్వారా ఆ ప్రాంతాలను కూడా తమలో కలిపేసుకోవాలన్నది ఇజ్రాయిల్ పన్నాగంగా ఉన్నది. భూ ఆక్రమణల ద్వారా తూర్పు జెరూసలేంను బహిరంగంగానే కలిపేసుకోవడంతో ఆ నగర యథాతథ పరిస్థితి మారింది. ఇజ్రాయిల్ 'శాశ్వత రాజధాని'గా జెరూసలేం వుంటుందని ప్రకటించింది. వెస్ట్ బ్యాంక్ లోని పాలస్తీనా భూభాగాల్లో 5 లక్షల మంది యూదులు నివాసం ఏర్పరచుకోవడానికి ఇజ్రాయిల్‌లో వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తూ వచ్చాయి. గాజా స్ట్రిప్‌లో నివసిస్తున్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనియన్లు జైళ్ళలో మాదిరి దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. వారు తరచుగా వైమానిక బాంబు దాడులకు, దిగ్బంధనాలకు గురవుతూనే వున్నారు. పాలస్తీనా ఎన్‌క్లేవ్‌లతో వెస్ట్ బ్యాంక్‌ను వేరు చేస్తూ నిర్మించిన గోడ వర్ణ వివక్ష వ్యవస్థను స్థాపించింది. గత రెండేళ్ళలో, వెస్ట్ బ్యాంక్‌ను కలుపుకునే దిశగా ఇజ్రాయిల్ దేశం సాగుతోంది. బెంజమిన్ నెతన్యాహు ప్రధానిగా ఇజ్రాయిల్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం– వర్ణవివక్షతతో కూడిన యూదు జాతీయ పార్టీలతో, అతి సాంప్రదాయవాద మత గ్రూపులతో ఏర్పడిన పచ్చి మితవాద సంకీర్ణ ప్రభుత్వ వ్యవస్థగా వుంది. "జుడియా, సమారియా (వెస్ట్ బ్యాంక్‌కు బైబిల్ పేర్లు)తో సహా ఇజ్రాయిల్‌లో అన్ని ప్రాంతాల్లో యూదు ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటూ పోవాలని" సంకీర్ణ పార్టీల ఒప్పందం పేర్కొంది. "సమయం చూసుకుని, ఇజ్రాయిల్ జాతీయ, అంతర్జాతీయ ప్రయోజనాలను పరిగణన లోకి తీసుకుని" వెస్ట్ బ్యాంక్‌ను కలుపుకునేందుకు కూడా ఈ ఒప్పందం హామీ ఇచ్చింది. యూదు ఆవాసాలను ఏర్పాటు చేసేందుకు పాలస్తీనా భూభాగాలను, ఆలివ్ తోటలను ఆక్రమించుకోవడంలో, బుల్డోజర్లతో పాలస్తీనియన్ల గృహాలను ధ్వంసం చేయడం వంటి దుర్మార్గమైన చర్యలకు ఈ కిరాతక వలసవాద ప్రభుత్వం పాల్పడుతోంది. ఈ అణచివేత చర్యలను ప్రతిఘటించినా, లేదా నిరసన తెలిపినా ఇజ్రాయిల్ సాయుధ బలగాలు కాల్పులతో అణచివేస్తాయి.. 2022 సంవత్సరంలో వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం ప్రాంతాల్లో 171 మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు హతమార్చాయని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. వీరిలో 30 మందికి పైగా పిల్లలు వున్నారు. ఇటువంటి హింసకు సంబంధించి అత్యంత అధ్వాన్నమైన సంవత్సరాల్లో 2022 ఒకటిగా వుంది. మొత్తంగా 9 వేల మంది గాయపడ్డారు. కొత్త మితవాద ప్రభుత్వంలో భాగస్వామిగా వున్న సంకీర్ణ పార్టీల్లో ఒకటైన రెలిజియస్ జియోనిస్ట్ పార్టీలో ప్రధానంగా వెస్ట్ బ్యాంక్ సెటిలర్లే వున్నందువల్ల వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లను మొత్తంగా అణచివేయడానికే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. తీవ్రవాద భావజాలం కలిగిన జ్యూయిష్ పవర్ పార్టీకి చెందిన, జాతీయ భద్రతా వ్యవహారాల మంత్రి ఇత్మార్ బెన్ గివిర్ పాలస్తీనియన్లు, అరబ్బులకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలకు పేరొందిన వ్యక్తి. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ సరిహద్దు పోలీసులను అలాగే పాలస్తీనా ఆవాసాలను ఆయన మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తుంది. అందువల్ల, ఆక్రమిత ప్రాంతాల్లో ఇజ్రాయిల్ కొత్త తీవ్రవాద ప్రభుత్వం తన దూకుడు చర్యలను మరింత పెంచేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం సముచితమైన సమయంలో వచ్చింది. ఏ దేశంలోనైనా అంతర్గత మానవ హక్కుల విషయాలపై బయటి విచారణకు పిలుపిచ్చినా లేదా తాను అంగీకరించని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు సంబంధించిన అంశాలటట ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి, ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాలకు భారత్ గతంలో ఎన్నడూ మద్దతివ్వలేదు. కానీ, ప్రస్తుత తీర్మానంపై భారత్ ఇలా గైర్హాజరవడాన్ని సమర్థించడానికి ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేం. అన్నింటికంటే ముందు, ఒక సార్వభౌమాధికార దేశం అంతర్గత వ్యవహారాలకు సంబంధం లేని విషయాన్ని... ఆక్రమిత భూభాగానికి సంబంధించిన విషయాన్ని పరిశీలించాల్సిందిగా ఐసిజెను కోరారు. వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేం రెండూ ఆక్రమిత భూభాగాలేనని భారత్ ఇప్పటికీ భావిస్తూ వున్నది.

# అసైన్డ్ భూములను కొల్లగొట్టడానికే 'ధర్మాన' కమిటీ



పేదలు సంపన్నుల భూముల జోలికి వెళ్లకుండా, ప్రజా ఉద్యమాలు రాకుండా ఉండడానికే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ముందుకు తెచ్చి పేదలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా పేదలు భూమి కోసం తిరగబడితే తాత్కాలికంగా పేదలకు భూపంపిణీ చేస్తామని చెప్పి ఉద్యమాలను పక్క దారి పట్టిస్తాయి. గతంలో 2007 – 08 ఉవ్వెత్తున భూపోరాటాలు జరిగిన సమయంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో జరిగింది అదే. నేడు ధర్మాన నాయకత్వంలో వేసిన అసైన్డ్ భూముల కమిటీ కూడా పేదల్ని పక్కదారి పట్టించి పెత్తందార్లు భూములను కొల్లగొట్టడానికే తప్ప మరొకటి కాదు. అసైన్డ్ భూములపై ప్రక్క రాష్ట్రాల్లో ఎటువంటి విధానాలు అమలవుతున్నాయో అధ్యయనం చేయడానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో ఏడుగురు ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసింది. ఈ కమిటీ వేసిన తీరు ఎలా ఉందంటే " తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేత కోసం అన్నాడట వెనకటికి ఎవడో'' అలా ఉంది. స్వాతంత్ర్యం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 57 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు పేదలకిచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. పేదలకిచ్చిన భూముల్లో అందులో దళితుల భూములు ఎక్కువ శాతం అనర్హుల చేతుల్లోకి వెళుతున్నట్లు గమనించిన ఆనాటి సాంఘిక సంక్షేమ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్వర్గీయ ఎస్.ఆర్ శంకరన్ ఎలాగైనా పేదలకిచ్చిన భూముల్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో 1977లో ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అసైన్డ్ భూముల రక్షణ కోసం 9/77 చట్టాన్ని తీసుకువచ్చారు. (పిఓటి యాక్ట్ అంటే ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ట్ ) భూ బదలాయింపు నిషేధ చట్టం. ఈ చట్టం ప్రకారం ఏ ప్రభుత్వమైనా.. పేదలకు భూములు ఇస్తే ఆ భూములు అమ్మకూడదు, ఇతరులు కొనకూడదు. ఒకవేళ తెలిసో, తెలియకో లేదా అప్పుల జమ కోసం ఒక పేదవాడు ఆ భూమిని అమ్మినా లేదా పెత్తందార్లు ఆ భూమిని బలవంతంగా గానీ డబ్బు ఆశ చూపి గానీ లేదా రాజకీయ పలుకుబడి కల్గిన వారు బినామీ పేర్లతో ఉదా: దళిత రామయ్య పేరుతో భూమికి పట్టా తీసుకొని ఆ భూమిని అక్రమంగా అనుభవిస్తున్నా ఆ భూమి కల్గిన దళితుడు తిరిగి నా భూమిని నాకే కావాలని అర్జీ పెడితే అసైన్డ్ చట్టం ప్రకారం తిరిగి ఆ భూమి ఆ దళితుడికి ఇవ్వాలి. ఒకవేళ అక్రమంగా, దౌర్జన్యంగా అనర్హులు ఆ భూమిని అనుభవిస్తే అసైన్డ్ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్షా, రెండు వేలు జరిమానా విధించాలని అసైన్డ్ చట్టం చెబుతోంది. అంతేకాకుండా ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఐదు ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి పైబడిన వారు, ప్రభుత్వ ఉద్యోగులు అసైన్డ్ భూములు పొందడానికి అనర్హులని చట్టం స్పష్టంగా పేర్కొన్నది. చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నా అనర్హులు, పలుకుబడి కల్గిన వారు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను అనుభవిస్తున్నట్లు తేలింది. ఈ అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను, పేదలకు భూ పంపిణీ కోసం ఉమ్మడి రాష్ట్రంలో భూమి అందుబాటులో ఉందా? లేదా? అని అధ్యయనం చేయడానికే 2005లో వామపక్ష పార్టీల ఒత్తిడితో ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కోనేరు రంగారావు నేతృత్వంలో ఐఎఎస్ అధికారులు, మేధావులతో భూ కమిటీ వేసింది. ఈ కమిటీ రాష్ట్రమంతా పర్యటించి 104 సిఫార్సులు చేసింది. ఈ సిఫార్సుల్లో 92 సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. అందులో ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 25లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమైనట్లు కమిటీ చెప్పింది. ఆ అసైన్డ్‌మెంట్ భూములు తిరిగి ఆ పేదలకే ఇవ్వాలని సిఫార్సు చేస్తే 2006లో అసెంబ్లీ ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సందర్భంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'మా నాన్న తెలిసో, తెలియకో 300 ఎకరాల అసైన్డ్ భూములను ఇడుపులపాయలో కొన్నారు. కాబట్టి ఈ భూమిని వెంటనే పేదలకే తిరిగి ఇస్తానని' నిండు సభలో చెప్పారు. అంతేగాకుండా రానున్న ఆరు నెలల లోపు ఈ రాష్ట్రంలో తెలిసో, తెలియకో ఎవరైనా అక్రమంగా అనుభవిస్తుంటే తిరిగి పేదలకిస్తే ఎవ్వరిపైనా ఎటువంటి కేసులు గాని, చర్యలు గాని ఉండవని హామీ ఇచ్చారు. ఈ స్ఫూర్తితో కొంతమంది అక్కడక్కడ తిరిగి పేదలకు ఇచ్చినట్లు కూడా ఆ నాడు వార్తలు వచ్చాయి. అదే అసైన్డ్ చట్టం నేటికీ అమలు జరుగుతుంది. ఈ స్ఫూర్తితోనా? లేదా రాజకీయ కక్ష సాధింపుతోనా? ఏమో తెలియదు గాని అమరావతి రాజధాని ప్రాంతంలో సుమారుగా రెండు వేల ఎకరాలు అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైంది. తిరిగి ఆ భూమిని ఆ దళితులకు ఇస్తామని 2020లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమైందో? తెలియదు. అసైన్డ్‌మెంట్ చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నా పేదల చేతుల్లో సారెడు భూమి లేకుండా పోతుంది. అయినా రాష్ట్రంలో పెద్దఎత్తున నేటికి అసైన్డ్ భూములు అనర్హుల చేతుల్లో ఉన్నాయి. ఆ భూములకు పెద్దఎత్తున విలువ పెరిగిన తర్వాత ఆ భూములను ఎలాగైనా కాజేయాలని చూస్తున్నారు. దీనికి అసైన్డ్ చట్టం అడ్డు వస్తుంది. కాబట్టి దీని అడ్డు తొలగించడానికి దీనిని పీక నొక్కడానికే ధర్మాన నాయకత్వంలో కమిటీ వేశారు. ఈ కమిటీ వల్ల అనర్హులకు భూములు కట్టబెట్టడానికి తప్ప దళితులకు ఒనగూడే ప్రయోజనం ఏమి లేదు. స్వాతంత్ర్యం ముందు, తర్వాత వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు "దున్నే వానికే భూమి" అనే నినాదంతో అనేక భూ పోరాటాలు చేశాయి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్‌లో తెబాగ పోరాటం, కేరళలో ఉన్న ప్రావాయులర్ పోరాటం, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసులు భూమి కోసం చేసిన పోరాటాలు చెప్పుకోదగ్గవి. వేలాది మంది రక్త తర్పణంతో దేశంలో పాలిస్తున్న ప్రభుత్వాలకు ఇష్టం ఉన్నా లేకపోయినా పేదలకు భూపంపిణీ కోసం కొన్ని చట్టాలు చేశారు. అందులో 1950, 56 కౌల్దారి హక్కుల చట్టం, 1973 భూ సీలింగ్ చట్టం, 1977లో అసైన్డ్ చట్టాలు వచ్చాయి. ఈ చట్టాలన్నీ నేటికి అమలులోనే ఉన్నాయి. చట్టాలు ఉన్న వారికి చుట్టాలన్నట్లు.. ప్రభుత్వాలు ఎన్ని మారినా పేదలకు సంపూర్ణ భూ పంపిణీ నేటికి జరగలేదు. కాబట్టే 40శాతం భూమి కేవలం 5% మంది సంపన్నుల చేతుల్లో ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఏ చట్టమూ భూస్వాముల జోలికి వెళ్లలేకపోయింది. ప్రభుత్వాలు ఎన్ని మారినా నేటికి భూసమస్య పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో 60% మంది చేతిలో సారెడు భూమి లేక రెక్కలనమ్ముకొని జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 8 దశాబ్ధాలు కావస్తున్నా...పొట్ట కూటికోసం పేదలు వెంపర్లాడక తప్పడం లేదు. అందుకే ప్రసిద్ధ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ చెప్పినట్లు ఎక్కడ భూ సమస్య పరిష్కారం కాదో అక్కడంతా పేదరికం, దారిద్ర్యం, ఆకలి చావులు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగమే ప్రధాన వనరుగా ఉన్న మనలాంటి దేశంలో భూసమస్య పరిష్కారం కానిదే పేదల కొనుగోలు శక్తి పెరగదు. అంతిమంగా పారిశ్రామిక అభివృద్ధి జరగక నిరుద్యోగ సమస్య కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. నేటికి ఇది అక్షర సత్యంగానే ఉంది. పేదలు సంపన్నుల భూముల జోలికి వెళ్లకుండా, ప్రజా ఉద్యమాలు రాకుండా ఉండడానికే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ముందుకు తెచ్చి పేదలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా పేదలు భూమి కోసం తిరగబడితే తాత్కాలికంగా పేదలకు భూపంపిణీ చేస్తామని చెప్పి ఉద్యమాలను పక్క దారి పట్టిస్తాయి. గతంలో 2007 – 08 ఉవ్వెత్తున భూపోరాటాలు జరిగిన సమయంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో జరిగింది అదే. నేడు ధర్మాన నాయకత్వంలో వేసిన అసైన్డ్ భూముల కమిటీ కూడా పేదల్ని పక్కదారి పట్టించి పెత్తందార్లు భూములను కొల్లగొట్టడానికే తప్ప మరొకటి కాదు. ఎందుకంటే గడిచిన 7 దశాబ్ధాలుగా ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 25లక్షల ఎకరాల భూమి అనర్హుల చేతుల్లోకి వెళ్ళినట్లు కోనేరు రంగారావు భూ కమిటీ చెప్పింది. ఇది కాక రాష్ట్రంలో సాగునీటి సౌకర్యం వచ్చిన తర్వాత 1973 భూసీలింగ్ చట్టాన్ని అమలు చేస్తే మరో 12 లక్షల ఎకరాలు మిగులుగా తేలుతుంది ..ఇది కాక మరో 40లక్షల ఎకరాలు వివిధ రకాల ప్రభుత్వ భూములున్నట్లు కమిటీ తేల్చింది. వీటిన్నింటిని సమీకరించి ఈ రాష్ట్రంలో భూమిలేని ప్రతి కుటుంబానికి భూ పంపిణీ చేయొచ్చని కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ సిఫార్సులను అమలు చేస్తామని ఆనాటి ప్రభుత్వం అంగీకరించింది. అందులో భాగంగానే ఆరు విడతల్లో సుమారు 8 లక్షల ఎకరాలు భూపంపిణీ చేసినట్లు చెప్పారు. కానీ కోనేరు రంగారావుతో పాటు సిఫార్సులు కూడా కోనేటిలో కలిసిపోయాయి. నేటి ప్రభుత్వం కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను బూజు దులిపి బయటికి తీసి అమలు చేయాల్సింది పోయి ధర్మాన కమిటీని ముందుకు తెచ్చారు. ఈ కమిటీ అన్ని భూములను పక్కకు పెట్టి కేవలం అసైన్డ్ భూములనే అధ్యయనం చేయాలని ప్రభుత్వం చెప్పడం వెనుక ఉన్న రహస్యమేమిటి? ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు వెళ్లి ఏమి అధ్యయనం చేస్తుంది. వీటన్నింటికీ సవాలక్ష అనుమానాలు ఉన్నాయి. వీటన్నిటికి సమాధానం ఒక్కటే. ఈ రాష్ట్రంలో నీటి వనరులు పెరగడం, వివిధ రకాల ప్రాజెక్టులు వచ్చి భూముల విలువ పెరిగిన తర్వాత దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల చేతిలో ఉన్న అసైన్డ్ భూములలో ఎక్కువ శాతం పెద్దల చేతుల్లోకి వెళ్లి పోయాయి. పేదలను అదిరించి, బెదిరించి వంద, రెండు వందలు ఇచ్చి పేదల భూములను పెద్దలు అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్నారు. నేడు రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశించడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు రావడం, చదువుకున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో గత్యంతరం లేని పేదలు ముఖ్యంగా యువతలో మా భూములు మాకు కావాలన్న కాంక్ష పెరిగింది. వీరి కోరిక ప్రకారం 1977 అసైన్డ్ చట్టం ప్రకారం పెద్దల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇవ్వాలి. అంతే కాదు అక్రమంగా అనుభవిస్తున్న వారి పై కేసులు బనాయించి, ఆరు నెలలు జైలు శిక్ష విధించాలని అసైన్డ్ చట్టం చెబుతుంది. అందుకే యధాప్రకారంగా అసైన్డ్ చట్టం అమలు చేస్తే అక్రమంగా అనుభవిస్తున్న వారి భూములన్నీ వెనక్కి వెళ్లి పోతాయని, ఎలాగైనా పేదల భూములను పెద్దలకు కట్టబెట్టడానికి, అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే ధర్మాన నాయకత్వంలో కమిటీ తప్ప మరొకటి కాదు. దీనికి పై ఎత్తులు వేసిన వైసిపి ప్రభుత్వం ముల్లును ముల్లుతోనే తీయాలనే చందంగా దళితులు, గిరిజనుల పేరుతో గెలిచిన దళిత, గిరిజన శాసనసభ్యులను కమిటీలో పెట్టి వారితోనే ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నది. ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు అనర్హులు, రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లి పోయాయి. కమిటీలో నాయకత్వం వహిస్తున్న ధర్మాన ప్రసాదరావే వందలాది ఎకరాలు ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వం నియమించిన సిట్ కమిటీయే చెప్పింది. అదే విధంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం యడవల్లి, మురికిపాడు గ్రామాల్లో సుమారు 500 ఎకరాలు ముఖ్య మంత్రి బంధువులు అక్రమంగా కొనుగోలు చేసి మైనింగ్ తవ్వుతున్నారు. ఈ భూములపై గౌరవ హైకోర్టు కూడా అధికారులకు నోటీసులిచ్చింది. ఏలూరు జిల్లా దోశపాడులో సుమారు 224 ఎకరాల అసైన్డ్ భూమిని ప్రధాన పార్టీల నాయకులు ఆక్రమించి చేపల చెరువులు తవ్వుకొని అక్రమంగా అనుభవిస్తున్నారు. ఈ రకంగా రాష్ట్రంలో లక్షలాది ఎకరాల అసైన్డ్ భూమిని పెద్దలు, అక్రమంగా కొనుగోలు చేయడం, ఆక్రమించుకోవడం జరిగింది. ఈ భూములన్నీ సొమ్ము చేసుకోవాలంటే 9/77 చట్టం ఆటంకంగా ఉంది. కాబట్టి పేదల పేరు చెప్పి వారికి మేలు జరిగేలా ఈ చట్టంలో మార్పులు తేవాలని చెప్పడం పచ్చి అబద్ధం, మోసం. పేదలకు మేలు జరగాలంటే కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సుల మేరకు అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు ఇవ్వాలి. 1973 భూ సీలింగ్ చట్టం ప్రకారం భూ వర్గీకరణ చేసి మిగులు భూములను పేదలకు పంచాలి. అప్పుడే ధర్మాన ప్రసాదరావు చెప్పినట్లు ప్రజలకు మేలు జరిగి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

# బలహీన వర్గాల వ్యతిరేకి జగన్ రెడ్డి ప్రభుత్వం: ఎం దారు నాయక్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి.): బలహీన వర్గాల వ్యతిరేకి సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీడీపీ కార్యకర్త కార్యదర్శి ఎం ధా రు నాయక్ ఘాటుగా విమర్శించారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ధారు నాయక్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి న్యాయ స్థానాల్లో వ్యతిరేకంగానే తీర్పులు వస్తున్నాయన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులకు ప్రజా వ్యతిరేక పనులకి న్యాయస్థానం చెంప దెబ్బ కొట్టినట్టు తీర్పులిస్తున్నారు. ప్రజలకి సేవ చేయాలనే దృక్పథం ఈ ప్రభుత్వానికి లేదనీ, ఈ రోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వ్యతిరేకంగా ఈ వైసిపి ప్రభుత్వం పని చేస్తా ఉందన్నారు. మొన్న హైకోర్టు లో ఎస్సీల నిధులను నవరత్నాలకు మళ్ళించటానికి న్యాయస్థానం వ్యతిరేకంగా తీర్పు చెప్పినా, ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. ఇవ్వాళ ఎస్సీ ఎస్టీ కి సంబంధించిన ల్యాండ్ పర్చేస్ స్కీము తీసివేయటం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు, బిఏఎస్ స్కీమును తీసేయటం, విదేశీ విద్యను తీసేయటం, అదే కాకుండా వాళ్ళ నిధులను దారి మళ్ళించటానికి మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో ఏడు వేల కోట్ల రూపాయలతో ఎస్సీ ఎస్టీలకు రుణాలు ఇస్తే, ఈ ప్రభుత్వం తీసేశారన్నారు. ఎన్ ఎస్ టి, ఎఫ్ డి సి, స్కీంతో ఇన్నోవా బొలెరో ఆటోలో ఇచ్చి ఎస్సీ ఎస్టీలను ప్రోత్సహిస్తే, ఆ స్కీం ని కూడా ఎత్తేయటం దుర్మార్గమని చర్య అనీ, అదే కాకుండా ఇవాళ వీళ్ళ పైన దాడులు హత్యలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం లో ఉద్యోగస్తులు కూడా ప్రమోషన్ చేయకుండా ఆపేస్తా ఉన్నారనీ, 2003 వ సంవత్సరంలో ఉద్యోగాల్లో రిజర్వేషన్ గత ప్రభుత్వంలో చేస్తే దానికి ఇంప్లిమెంట్ చేయటం లేదన్నారు. ఈ వైసిపి ప్రభుత్వాన్ని చూసి సిగ్గుపడే విధంగా, ఇవాళ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. నామ మాత్రమైన కార్పొరేషన్ చైర్మన్ నియామకం చేసి, వారి పని చేయుటానికి వీలు లేకుండా ఎటువంటి నిధులు లేని కార్పొరేషన్ పదవులను ఇచ్చి సీటుకే పరిమితం చేసి కీలుబొమ్మలు గా బడుగు బలహీన వర్గాలను అధికార వైసిపి కీలుబొమ్మలను చేసి ఆడిస్తుందని, ఇది దుర్మార్గ ప్రభుత్వం అని, ఈ ప్రభుత్వం పద్ధతి మార్చుకోని బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ కూడా గత సంవత్సరంలో పెట్టి ఈ సంవత్సరం ఎత్తేశారని, అవినీతి విచ్చలవిడిగా అయిపోయిందనీ, అధికారులు వాళ్ళ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తుందన్నారు. గిరిజన గురుకులాల్లో రిక్రూట్మెంట్ అనేది ఆపేశారన్నారు. ఏజెన్సీలలో అక్కడ డాక్టర్లు లేక చలి జ్వరాలతో గిరిజనులు చనిపోతున్నారాన్నారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం ఆడింది ఆట పాడింది పాట అన్నట్టు వ్యవహరిస్తా ఉందని,రాబోయే ఎన్నికల్లో మాత్రం ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని, ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు.

## మధ్యతరగతికి అందుబాటు ధరల్లో స్థలాలు



రాజమహేంద్రవరం (ప్రజాపాలన ప్రతినిధి) మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్ళ స్థలాలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని జె.కె.ప్రాపర్టీ ఇన్ ఫ్రా ఎలైట్ ప్రోపర్టీ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్లు ఎం.అశోక్ కుమార్, జ్యోతుల సత్యనారాయణ, సునీత చెప్పారు.పాత చింతల నామవరంలో కొత్త వెంచర్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 40 ఎకరాల్లో గ్లోబెల్ సిటీగా రూపుదిద్దుకునే ఈ వెంచర్ లో ప్రారంభోత్సవ ఆఫర్ గా గజం రూ.8,999 కే విక్రయించినట్లు తెలిపారు. రుడా అప్రూవల్ పొందిన ఈ లేఅవుట్ లో ఇళ్ళ నిర్మాణాలు సులభంగా జరుగుతాయని, బ్యాంకు రుణాలు త్వరితగతిన మంజూరు అవుతాయన్నారు.ఈరోజు స్థలం కొనుగోలు చేసిన వారికి గజానికి రూ.వెయ్యి వంతున తగ్గడమే కాకుండా లక్కీ డ్రా తీసి అనేక బహుమతులు అందచేస్తున్నట్లు వివరించారు.ఇప్పటికే పుణ్యక్షేత్రం లోని తమ మొదటి వెంచర్ లో చాలా గృహాల నిర్మాణం జరిగిందని, అక్కడ బాగా అభివృద్ధి చేశామని వారు చెప్పారు.జె.కె.సంస్థ ఆధ్వర్యంలో తమ చైర్మన్ హైదరాబాద్ లో 100 ఎకరాల్లో ప్లాట్లు వేసి విక్రయించినట్లు తెలిపారు.విలేకర్ల సమావేశంలో డైరెక్టర్లు చంద్రశేఖర్, రామకోటి పాల్గొన్నారు.

## దత్తత తండ్రిని పుత్రుడు కలవడంలో ఆశ్చర్యం లేదు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 8 ప్రజాపాలన ప్రతినిధి హైదరా బాదు నగరంలో చంద్రబాబునాయుడునిపవన్ కళ్యా ణ్ కలవటంపై ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను స్పందిస్తూ ఆ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడైన పవన్ కళ్యాణ్ చంద్రబా బు ని కలవడంలో పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఏ మీ లేదని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు2024 అ సెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు పవన్ క ళ్యాణ్ కలిసి పోటీ చేస్తామని చెప్పటం కాదు దమ్ము ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ప్రకటిం చండని సవాల్ విసిరారుజీవో నెంబర్ ఒకటి అనేది ప్రజల ప్రాణాలు కాపాడి శాంతి భద్రతల సమస్య రా కుండా చూడటానికి ప్రభుత్వం ఇచ్చిందన్నారుము ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే ద మ్ము లేక టిడిపి, జనసేనలు కలిసి ఎన్నికల్లో పోటీ చే స్తాం అనటం వారి అభద్రత భావానికి అర్థం పడుతుం దని అన్నారువచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 175 అసెంబ్లీ సీట్లు గాను 175 గెలిచి వైసిపి ప్రభుత్వం చరిత్ర సృష్టి స్తుందని అన్నారు.

## పద్మావతి నగర్ నందు కూడలి విస్తీర్ణకు చర్యలు: ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 8 ప్రజాపాలన ప్రతినిధి:రోజు రోజుకీ పెరిగిపోతున్న వాహనాల రద్దీ రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు పట్టణంలోని పద్మావతి నగర్ నందు జంక్షన్ గా అటు జయంతిపురం,ఇటు ముక్త్యా ల,జగ్గయ్యపేట మధ్యలో ఉన్న కూడలి విస్తీర్ణకుప్ర భుత్వవిప్ సామినేని ఉదయభానుకృషితో 75 లక్షల రూపాయలతోలి జంక్షన్ సర్కులేషన్ ఏర్పాటు చేయ డం జరుగుతుందని దానిలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ఉదయభాను జంక్షన్ విస్తీర్ణ ఏ ర్పాటును పరిశీలించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగం గా ఇప్పటికే పలుచోట్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జ రిగిందని దానిలో భాగంగా ఈరోజు పద్మావతి నగర్ నందు ఉన్న జంక్షన్ సర్కులేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు,ఈ మూడు రోడ్ల కూడలిని విస్తీర్ణం చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారిం చ వచ్చునని,ట్రాఫిక్ ను కూడా కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు,గతంలో ఇదే కూడలి వద్ద ప్రమాదాలు జరి గేవని,ఈ ప్రమాదాలను నివారించేందుకు ఈ సర్కులే షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, త్వరలో ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

## ఎన్నికలకు సమాయత్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి:సంవత్స రం లోపల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్నికలకు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తన కార్యాలయంలో కార్యకర్తలతో ఒక ప్రత్యేక స మావేశాన్ని ఆమె ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూఅందరం దృఢ సంకల్పంతో పని చేద్దాం విజయం మనదే మళ్ళీ మనం అధికా రంలోకి వస్తున్నాము ఎవ్వరు భయపడవలసిన అవ సరం లేదన్నారుమీ సమస్యలు ఏవైనా ఉంటె తప్ప కుండా మా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కార దిశ గా కలిసి పని చేద్దాంఅన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లినేని జగన్నాథం నాయుడు పోటీ చేస్తారా..?



శ్రీకాళహస్తి – ప్రజా పాలన ప్రతినిధి: కార్మికులు,నిరుపేదలకు అన్నదానం చేస్తూ అన్నదాతగా నిలుస్తున్న ప్రజా సేవకులు బొల్లినేని జగన్నాథం నాయుడు 2024 ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వుందని తెలుస్తోంది.అయితే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా..? లేదా అమ్ ఆద్మీ లేదా కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభర్థిగా పోటీ చేస్తారా..? అనేది తెలియాల్సి వుంది.ఒకవేళ జగన్నాథం నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే భారీగా ఓట్లు చీల్చే అవకాశం వుంది.దీంతో అటు వైసీపీ,ఇటు ప్రతిపక్ష టీడీపీ పార్టీలకు నష్టం జరిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.ఇదిలా వుంటే అన్నదాత జగన్నాథం నాయుడు మాత్రం ఎమ్మెల్యేగా పోటీ చేసే విషయంలో నర్మగర్భంగా వ్యవహరిస్తూ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా చేస్తున్నారని సమాచారం. ఎమ్మెల్యేగా పోటీ చేస్తే వైసీపీ కంటే టీడీపీకి భారీ స్థాయిలో నష్టం వాటిల్లె అవకాశాలు వున్నట్లు రాజకీయ పరిశీలికులు భావిస్తున్నారు.అయితే జగన్నాథం నాయుడు వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారనేది ఆసక్తి రేకెత్తించేదిగా వుంది.అసలు ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా..? అదంతా కేవలం పుకారని కొంత మంది కొట్టిపారేస్తున్నారు.కానీ జగన్నాథం నాయుడును ఇదే విషయం గురించి అడిగితే ఏన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వున్నా,అయితే ప్రస్తుతం తాను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణపైనే దృష్టి సారించానని,అవకాశం వస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని చెబుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.ఇందులో నిజమెంతో జగన్నాథం నాయుడు స్పష్టం చేయాల్సి వుంది.అంత వరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్నాథం నాయుడు పోటీ చేస్తారో..? లేదో..? తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## పెదకూరపాడు మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక



పల్నాడు జిల్లా. పెదకూరపాడు. జనవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి.): పెదకూరపాడు మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి,మండల యూత్ అధ్యక్షులను నియమించిన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్లి ఈరోజు పల్నాడు జిల్లా లిపెదకూరపాడు మండల యూత్ అధ్యక్షులుగా సొంగా జయకృష్ణాను మండల ప్రధాన కార్యదర్శిగా గుడిపూడి అశోక్లి ను లిమండల అధ్యక్షులు సర్వేపల్లి జాన్ ప్రసాద్ అధ్యక్షతన నియామక పత్రాలు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్లి చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ ప్రాంతంలోని మాలలను ఏకం చేసే దిశగా మండల కేంద్రంలో మాలల ఐక్యత కోసం మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు గలిగిన కులం ఏదైనా ఉందంటే అది మాల కులం మాత్రమేనని అటువంటి మాలలు ఈరోజు రాజకీయ పార్టీల కబంధహస్తాలలో ఉన్నారని వారి అభివృద్ధి శూన్యమని ఈ మండల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలు గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తీసుకువెళుతూ ప్రతి మాల సోదరీ సోదరీమణుల సమస్యల పక్షాన పని చేయాలని భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ విషయమై ఏ పార్టీ పావులు కదిపిన ఆ పార్టీ అంతం మాలల పంతం అనే నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం నియోజకవర్గ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలే మరియ దాసు సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు ప్రభుదాసు జె వెంకటరావు సాంబ గోపయ్య కారుమంచి కమల శేఖర్ సాగర్ బాబు రవితేజ కె మహేష్ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు ...

## గంజాయి నాటు సారా అమ్మే ఏ వ్యక్తి నైనా విడవకుండా కేసులు కట్టించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 8: గంజాయి కేసు లో ప్రధాన నిందితుడు గోవిందయ్య ను ఓ అధికారి కేసు నుంచి తప్పించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ప్రచారం జరుగుతుంది.అయితే జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గంజాయి కేసులో సీరియస్ గా వ్యవహరించడంతో తప్పని పరిస్థితుల్లో గోవిందయ పై కూడా కేసు నమోదు చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఎంతో మందిని సారాయి, గంజాయినుంచి మార్చి ప్రభుత్వం నుంచి కొన్ని పథకాలు వారికి కావలసిన వ్యాపారం ఆటోలు, గేదలు, కుట్టు మిషన్లులు చేనేత పరికరామములు, వంటివి ఇప్పించి ప్రజల్లో మార్పు కోరుకుని వారిని ఎలాంటి వ్యసనాలకు పాల్పడకుండా మంచి నడవడిలో నడిపించాలని ధ్యేయంతో పనిచేస్తున్న మొట్టమొదట సారీ ఏర్పడిన జిల్లాకు బాపట్ల జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ రావటం ఎంతో గర్వకారణంగా ఉందని బాపట్ల జిల్లా ప్రజలందరూ ఎంతో గర్వకారణంగా చెప్పుకుంటున్నారు కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి ఏ శ్రీనివాస్ రావు టౌన్ సీఐ పి .కృష్ణయ్య, రూరల్ సీఐ. %+% వేణుగోపాల్ రెడ్డి ఎస్సై %ఎ%. వెంకట ప్రసాద్, ఎస్సై %ఖ%. పున్నయ్య, తదితర సిబ్బందులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో జనసేన ను బలోపేతం చేయాలి: తాళ్లూరి





పొన్నూరు జనవరి8( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లూరి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ పొన్నూరు పట్టణంలో జనసేన పార్టీ బలోపేతానికి వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు, అలానే బూతు లెవల్ స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేసి పట్టణ అధ్యక్షుడు సారథ్యంలో పార్టీ విజయానికి కృషి చేసే విధంగా జన సైనికులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి జిల్లాస్థాయి మండల స్థాయి అధినాయకత్వం తీసుకునే నిర్ణయానికి ప్రతి ఒక్క జన సైనికుడు కట్టుబడి ఉండాలని సూచించారు. జనసేన పార్టీలో ప్రధానంగా యువతను ఎక్కువగా ప్రోత్సహించే విధంగా స్థానిక నాయకులు పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కష్టపడి పని చేయాలని తాళ్లూరి అప్పారావు కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మిరియాల చంద్రకాంత్, పున్నారావులు సమావేశంలో కార్యకర్తల పరిచయం, కమిటీ చేయవలసిన విధి విధానాల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు రామయ్య యాదవ్, దేశం శెట్టిసూర్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర సాని నాగభూషణం,ప్రధాన కార్యదర్శులు మల్లీ బోయినగోపి ,తోట నాగరాజు, కార్యదర్శులు పున్నారావు , బండి వెంకట్ రాయుడు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయం కోసం వచ్చిన వారిని కాదనకుండా సాయం చేస్తున్న బెరకా మీనిస్ట్రీస్...



మచిలీపట్నం టౌన్ : జనవరి 08 : ప్రజాపాలన : ఆదివారం నాడు బ్రెయిన్ సంబంధిత ' స్క్విజియోఫినియా ', అనే వ్యాధితో బాధ పడుతున్న లక్ష్మణ్ అనే వ్యతికి తన యొుక్క వ్యాధికి వైద్యం కోసం తన వంతుగా 10,300. ఆర్థిక సహాయం చేసిన బెరక మీనిస్ట్రీస్ కిరణ్ పాల్, లక్ష్మణ్ యొక్క చిన్న కొడుకు ఆర్థికంగా చితకిపోయి స్విగ్గిలో పనిచేస్తూ వారిని పోషిస్తున్నాడు. అయితే ఆర్థిక సాయం కోసం సీఎం ఆఫీస్ లు అన్నీ తిరుగుతూ ఉండగా బెరకా మీనిస్ట్రీస్ గురించి కొంత మంది చెప్పగా ఆదివారం నాడు బెరకా మీనిస్ట్రీస్ ఆఫీస్ నందు కిరణ్ పాల్ ను కలుసుకుని తన బాధ ను చెప్పుకొగ కిరణ్ పాల్ 10,300 రూపాయిలు చెక్ ద్వారా అందించమని ఒక పత్రిక ప్రకనటలో కిరణ్ పాల్ తెలిపారు.



## అవసరమైన పుస్తకాలు తెప్పిస్తాం: గ్రంథపాలకురాలు డి.ధనమ్మ



చీరాల, జనవరి 08, ప్రజాపాలన : ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వుల ఉత్తర్వుల మేరకు, శాఖాగ్రంథాలయంలో,"రీడర్స్ ఆన్ డిమాండ్"రిజిష్టరు నందు, రీడర్స్ నమోదు చేసిన (పోటీ పరీక్షలు, రిఫరెన్స్, పాఠ్య) పుస్తకములు తెప్పించే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రంథపాలకురాలు డి.ధనమ్మ తెలిపారు. ఆదివారం ఉదయం, చదవడం మాకిష్టం, అనే కార్యక్రమంలో భాగంగా, "రీడర్స్ ఆన్ డిమాండ్" రిజిష్టరులో, పాఠకులు కోరిన, (పోటీ పరీక్షలు, రిఫరెన్స్, పాఠ్య పుస్తకములు మాత్రమే) పుస్తకములు నమోదు చేసే కార్యక్రమాన్ని, ఆదివారం ఉదయం ముంతా వారి కూడలి లో ప్రారంభించారు.ప్రస్తుతం అన్ని పోటీ పరీక్షలు జరుగుతున్నందువలన, ఉద్యోగార్థులు సత్వరమే స్పందిం చి, అవసరమైన పుస్తకాలను (పోటీ పరీక్షలు, రిఫరెన్స్, పాఠ్య పుస్తకములు మాత్రమే)ఆన్ డిమాండ్ పుస్తకములో, నమోదు చేసుకోవచ్చునని సూచించారు.అనంతరం ఎన్.ఎన్.సి.అకాడమీ డైరెక్టర్ యర్రాకుల.శ్రీనివాస్‌యాదవ్, పోటీపరీక్షలకి అవసరమైన అభ్యసన సామగ్రి ని, పాఠకుల కోసం ఉచితంగా అందజేశారు.కార్యక్రమంలో పవని భానుచంద్రమూర్తి, ప్రభాకరరావు, ఉద్యోగార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనులలో,అలక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు: చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి



చీరాల, జనవరి 08, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలో, జరుగుతున్న అభివృద్ధి పనులలో, అధికారులు అలక్ష్యంగా వ్యవహరిస్తే, సహించే ప్రసక్తే లేదని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి హెచ్చరించారు. చీరాల పట్టణ, మండల పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పను లను ఆదివారం ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించారు. చీరాల మండలం, చీరాల నగర్ హౌసింగ్ లే-అవుట్ 1, లే-అవుట్ 2 లలో, చీరాల మున్సిపల్ పరిధిలో, పట్టణ సుందరీకరణలో భాగంగా, వాడరేవు రోడ్డు లో, కుందేరుకు ఇరు వైపులా, జరుగుతున్న అభివృద్ధి పనులను, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి, అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న స్థానిక నేతలకు, పలు సూచనలు చేశారు.ఆయా కార్యక్రమాలలో ఎమ్మెల్యే బలరామ్‌తో పాటు, మున్సిపల్ కమిషనర్ యేసయ్య, చీరాల ఎంపీడీఓ నేతాజీ, హౌసింగ్ డి.ఇ.గోవింద రెడ్డి, ఏ.ఇ.శ్రీనివాసులు, వైసిపి నేతలు బక్కా చినఅద్దంకిరెడ్డి, కావూరి బాలకోటిరెడ్డి, దేవేం ద్ర, బత్తుల అనిల్, వాసిమళ్ల వాసు, కాంట్రాక్టర్, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ లో మెరుగైన సేవలు అందించాలి: వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం.వెంకటేష్‌బాబు



చీరాల, జనవరి 08, ప్రజాపాలన : వ్యాపార దృక్పథంతోనే కాకుండా, సామాజిక సేవాదృక్పథంతో, ల్యాబ్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, బోస్‌నగర్ హ్యుండాయ్ షోరూమ్ సమీపంలో, నూతన డాక్టర్ లాల్ పాత్ ల్యాబ్స్ (ల్యాబ్)ను, చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వెంకటేష్ మాట్లాడుతూ, సేవాభావంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రజల ఆదరాభిమానాలను పొందాలన్నారు. కార్యక్రమంలో వైసిపి ఇంచార్జి వెంకటేష్ వెంట, మునిసిపల్ వైస్ చైర్మన్ శిఖా కొల్లి రామసుబ్బులు, చీమకుర్తి బాలకృష్ణ, కళ్యాణం విజయ ప్రకాష్, బత్తుల అనిల్, వాసిమ ళ్ల వాసు, మాజీ సర్పంచ్ మున్నంగి అరుణ్ కుమార్, వైసీపీ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

## కొవ్వలి ఫౌండేషన్ సేవలు భేష్: డాక్టర్ చినమిల్లి





నరసాపురం, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆక్యుపంచర్ (సూది వైద్యం) సర్వరోగ నివారిణి అని వైయన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, ప్రముఖ వైద్యులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిఎన్నార్ ఫీజియోథెరపీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆక్యుపంక్చర్, నేచురోపతి వైద్య శిబిరాన్ని డాక్టర్ సత్యనారాయణ రావు ప్రారంభించి మాట్లాడారు. సయాటిక, స్పాండిలైటిస్, అస్మా, షుగర్, బీపి తదితర దీర్ఘకాలిక వ్యాధులు, నొప్పులతో బాధపడుతున్న వారికి ఆక్యుపంచర్ వైద్యం బాగా ఉపశమనం కలిగిస్తుందని సర్వరోగ నివారిణి ఆక్యుపంచర్ వైద్యమని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ యతిరాజ రామ్మోహననాయుడు సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శనీయంగా ఉన్నాయని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీదర్ ఉచితంగా ఆక్యుపంక్చర్, నేచురోపతి వైద్య సేవలను పట్టణ ప్రజలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమన్నారు. శ్రీదర్ తో పాటు వైద్యులు టి నరసింహరాజు, బాల శ్రీనివాస్, పార్వతిపురానికి చెందిన బి భువనేశ్వరిలు శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ కోశాధికారి జయలక్ష్మి, సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి కన్నబాబు, రాట్నాల రామారావు, అరేటి వేణుగోపాల్, భోగిరెడ్డి ముత్యం, నిమ్మకాయల బాబ్జీ, కోటిపల్లి గోపాలరావు, పంజా దినేష్, మల్లాడి మూర్తి, గ్రంధి లక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల జీవనోపాధి దెబ్బ తీసిన జగన్



నరసాపురం, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) వైసిపి ప్రభుత్వం ప్రజా నిరంకుశ పరిపాలనను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నరసాపురం మండలం కొత్త నవరసపురం గ్రామంలోని 13వ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎస్సీలకు 27 పథకాలను నిలిపివేసారని ఎస్సీలు నివసించే ప్రాంతాలలో కనీసం రోడ్డు సదుపాయం కూడా లేకుండా చేశారని విమర్శించారు. నా ఎస్సీలు, బీసీలు, ఎస్టీలని చెప్పుకునే జగన్ రెడ్డి వారి జీవనోపాధి దెబ్బతీశారని గత తెదేపా ప్రభుత్వంలో ఎస్సీలు పెళ్లి చేసుకుంటే 70 వేల రూపాయలను కళ్యాణమస్తు ద్వారా అందజేసేవారని వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి పథకాలన్నీ తుంగలో తొక్కి పబ్బం గడుపుతున్నాడని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు బాగుపడాలన్నా మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని దీనికి ప్రజలందరి సహకారం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, కొత్త నవరసపురం బూత్ కన్వీనర్ దండే ధనకుమార్, చొప్పల భాగ్యానందం, సుంకర రామచంద్ర మూర్తి, ఈద రత్న ప్రసాద్, సిద్దాని రక్షణరావు, ఆదిమూలం రామకృష్ణ, దీపాటి నాగేశ్వరరావు, జిల్లెల్ల జాన్ కుమారి, నల్లి భారతి, పి సంధ్య, నరసాపురం పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, దొంగ పద్మారావు, యర్రంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చాగంటి మురళి అండ




నరసాపురం, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి): మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలోని బెల్లంకొండ వారి మెరకలో ఇటీవల ఆర్థిక ఇబ్బందుల వల్ల మరణించిన మహిళ కుటుంబ సభ్యులను చాగంటి ఉమానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళ మృతి పట్ల ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తనవంతు ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలను, గ్రామ ప్రజలు అందించిన పదివేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులైన సుందరపు వెంకటేశ్వరరావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి రాంబాబు, తిరుమల గౌరి ప్రకాష్, గుండాబత్తుల బాబీ, మేళం రాజశేఖర్, అందే రంగబాబు, ఉప్పులూరి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం వైద్య సేవలు

**సంతరావూరులో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

**360 మంది హాజరు 160 మందికి కంటి వైద్య చికిత్సకు రిఫర్**



పర్చూరు, జనవరి 08, ప్రజా పాలన : పేదలకు నిరంతరం కార్పొరేట్ తరహాలో, వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, ఏలూరి ట్రస్ట్ పనిచేస్తుందని, తెలుగుదేశం పార్టీ చిన్నగంజాం మండల అధ్యక్షులు పొద వీరయ్య అన్నారు. ఆదివారం మండలం పరిధిలోని, సంతరావూరు గ్రామంలో, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి , అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో, ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు,స్వర్గీయ ఏలూరి నాగేశ్వరరావు ల చిత్రపటాలకి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పొద వీరయ్య, ఆజాద్, సీనియర్ నాయకులు యార్లగడ్డ లక్ష్మి, జరుబుల సంధ్య, అతిన సురేష్,లు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో, గత 15 ఏళ్లుగా ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్విస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడమే లక్ష్యంగా, నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు సేవ చేసేందుకు, రాజకీయాలకతీతంగా, ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో, కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ళ ఆపరేషన్లు, మెగా వైద్య శిబిరా లు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఏలూరి కృషి అమోఘ మన్నారు.

విశేష స్పందన....

ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో, నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి, విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి మొత్తం 360 మంది హాజరు కాగా, 160 మందికి కంటి శస్త్ర చికిత్సలకు, వైద్యులు రిఫర్ చేశారు. కంటి వైద్య శిబిరానికి హాజరైన వారికి, ప్రత్యేక షామియనాలు వేశారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. క్యాంపుకు హాజరైన వారికి, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మంలో తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, నాయకు లు శ్యామ్, రాజేష్, సుబ్బా రావు, పేతురు,అద్దూరు వెంకటేశ్వర్లు, రాచూరి కుమార్, అక్కయ్య, నాగయ్య, రామా నాయుడు, నోవా ప్రతినిధి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ తెచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలి: కొనకళ్ళ నారాయణరావు



మచిలీపట్నం టౌన్: జనవరి 08 : ప్రజాపాలన :ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ తెచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రజా స్వేచ్ఛకు కూని చేస్తూ రాత్రికి రాత్రి చీకటి జి ఓ ని ప్రవేశపెట్టడం జగన్ దుశ్చర్యకు నిదర్శనం.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అమలులో లేదని ఒక నియంత పాలన, ఒక నియంతన ధోరణితో ఈ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నాడని అన్నారు.భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరసనలు చేయకుండా అడ్డుకుంటున్నాడు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో నిరసనలు, సభలు నిర్వహించుకోవచ్చు అని పొందుపరిచారు ఈ జగన్మోహన్ రెడ్డి ఈరోజు నువ్వు చేస్తున్న పనికి ప్రజలు హర్షించరు కచ్చితంగా వ్యతిరేకిస్తారు నీ పతనానిక నాంది పలుకుతారు అని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు... ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 8 ( ప్రజా పాలన ప్రతినిధి. ): తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో మహిళా జాగృతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్నారై మహిళా ప్రధాన కార్యదర్శి కృష్ణప్రియ , మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మానం విజేత ప్రసంగించారు.మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వ్యవస్థలు నిర్వీర్యం చేసే క్రమంలో సామాన్య ప్రజలు పడుతున్న బాధలు వివరిస్తూ బెటర్ సొసైటీ కోసం ఎలా కృషి చేయాలి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకునేందుకు సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించే ప్రక్రియలో మహిళా జాగృతి మీటింగ్ జరిగింది . ఈ సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలందరూ చైతన్యంతో ముందుకు కదిలి మోసపూరిత ప్రభుత్వాన్ని గద్ద దింపేందుకు కంకణం కట్టుకోవాలని మహిళలును కోరారు.ఈ సమావేశంలో మహిళా జాగృతి మన్నం విజేత,కృష్ణప్రియ వింగ్ మహిళా కార్యదర్శి,కనుమూరి లక్ష్మి,ఉదయశ్రీ,కదం నాగజ్యోతి,క్రోసూరి రాధిక,రమ్య లత,దామచర్ల శివపార్వతి,మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వసతి గృహాలను సందర్శించిన బిజెపి నాయకులు



పొన్నూరు జనవరి8( ప్రజా పాలన ప్రతినిధి) పట్టణంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ వసతి గృహాలను ఆదివారం పట్టణ బిజెపి నాయకులు సందర్శించారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి గృహాలలోని స్థితిగతులు, మౌలిక వసతులు తదితర అంశాలను గమనించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వసతి గృహాల బలవపేతాన్ని కృషి చేసేందుకు పిలుపునిచ్చిన కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు దాసరి రమేష్, నండూరి శ్రీనివాసరావు, సబ్జా శ్రీనివాసరావు తదితరులు వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులను భోజన వసతి, మౌలిక సదుపాయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపి నాయకుడు దాసరి రమేష్ మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం తో పాటు మెరుగైన వసతులు కల్పించాలని మెనూ మరింత నాణ్యతగా విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జి ఎస్ ఆర్ డెవలపర్స్ గుండ్రెడ్డి శివ సహకారంతో బాపట్లలో జిల్లాస్థాయిలో ముగ్గుల పోటీలు





బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 8:నిర్వహించారు, ఈ పోటీలకి ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీమతి విజయ కృష్ణన్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించడానికి స్పాన్సర్ చేసిన జి ఎస్ ఆర్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివగారినీ అభినందించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విజేతలకు జాయింట్ కలెక్టర్ ఏ. శ్రీనివాసరావు గుండ్రెడ్డి శివ తో కలిసి బహుమతులు ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా ఆరోగ్యాన్ని పటిష్ఠ పరచండి





అనంతపురం : స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎన్నో రకాల సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. లయన్స్ క్లబ్ అనంతపురం ఎలైట్ సంస్థ భిన్నమైన కార్యక్రమాలు చేపడుతూ అగ్రగామిగా నిలుస్తున్నది. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం, మానసిక వికలాంగులకు చేయూత నిచ్చే మనోబంధుకార్యక్రమం, అలాగే ప్రజా ఆరోగ్యాన్ని మెరుగు పరచే ఆరోగ్య శిబిరాలనుఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆదివారం నేషనల్ హైవే సమీపంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాంగణంలో సోములదొడ్డిగ్రామము నందు ఎలైట్‌క్లబ్ వారు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె, ఆర్థోపెడిక్ మరియు గైనిక్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆరోగ్య శిబిరానికి సోములదొడ్డి, పాముర్తాయి, కొట్టాలపల్లె, అనంతపురం పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఎలైట్ మరియు గుత్తి వ్యవస్థాపక అధ్యక్షులు డా ఎం. విరుపాక్షరెడ్డి, సైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా యం. సురేష్ బాబు, డిస్ట్రిక్ట్ చైర్మన్ టి సత్యనారాయణ, క్లబ్ అధ్యక్షులు వైష్ణవ శ్రీనాథ్ తదితరులు ప్రారంభించారు. వచ్చే నెల భారీ ఎత్తున కంటి శస్త్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు క్యాంప్ నిర్వాహకులు బాయినేని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రజలను అనారోగ్య సమస్యల పట్ల జాగరూకత చేయడానికి క్లబ్ ప్రత్యక్షంగా మరియు పరోక్ష పద్దతుల ద్వారా చైతన్య పరుస్తున్నదనితెలిపారు. పర్యావరణం, వ్యవసాయభూములలో సేంద్రియ కర్బనం పెంపొందించి మంచి వ్యవసాయ పద్ధతులు ఆరోగ్య ఆహార పద్ధతులకు క్లబ్ విన్నూత్నరీతిలో ప్రచారం చేస్తున్నదని కోశాధికారి పృథ్వి రాజ్ తెలిపారు. ఆరోగ్య శిబిరంలో 2డి ఈకో, ఇసిజి బీపీ, మధుమేహ రోగులకు, ఆర్థోపెడిక్, గైనిక్ చికిత్సలు ఉచితంగా జరిపారు.

## ఏపీ జెన్కో పోరాటానికి ఇంజనీర్ల అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



నెల్లూరు : ఏపీ జెన్కో శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్ విద్యుత్ కేంద్రం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 350 రోజుల నుంచి జరుగుతున్న పోరాటానికి అఖిలభారత విద్యుత్ ఇంజనీర్ల ఫెడరేషన్ అధ్యక్షులు శైలేంద్ర దుబే గారు మరియు అఖిలభారత నాయకులు, రాష్ట్ర నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీఎస్ఇబి ఇంజనీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ జెన్కో వద్ద ఆదివారం నిర్వహించిన ర్యాలీ అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు .ఏపీ జెన్కో జేఏసీ మరియు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని అభినందించారు. ఉద్యమాన్ని కొనసాగించాలని, అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎమ్. మోహన్రావు, గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. సూరిబాబు, నాయకులు రామయ్య ,సుమంత్ ,నాగయ్య, జన్కో జేఏసీ నాయకులు సిహెచ్. ఆదిశేషయ్య, నాగరాజు, భాస్కర్ ,అనిల్ ,నక్క మోహన్ రావు ,ఆదిలక్ష్మి తదితరులు వినతి పత్రం సమర్పించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివందనములతో ఎం. మోహన్ రావు. కన్వీనర్ శ్రీ దామోదరం సంజీవయ్య ధర్మల్ విద్యుత్ కేంద్రం పరిరక్షణ కమిటీ.

## ప్రేయసి నమ్మకద్రోహంతో పిచ్చివాడినయ్యానంటూ సూసైడ్



విజయవాడ: బీటెక్ విద్యార్థి సూసైడ్ లెటర్ విజయవాడలో కలకలం రేపుతోంది. ప్రేమించి మోసపోయానంటూ బీటెక్ విద్యార్థి అబ్దుల్ సలామ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు సూసైడ్ లెటర్ రాశాడు. లెటర్?లో సలామ్ ఇలా "ఓ యువతి తనను ప్రేమిస్తుందని లెటర్?లో సలామ్ రాశాడు. కొంత కాలంగా అమ్మాయి ప్రవర్తనలో తేడా వచ్చి ఆరా తీస్తే పెళ్లైన లెక్చరర్?తో న్యూడ్ వీడియో కాల్స్ చేస్తూ రిలేషన్ షిప్ నడుపుతుందని తెలియడంతో సలామ్ జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకుంటాను. తను మారుతుందని ఎంత ప్రయత్నించినా మారడంలేదని తనను సరిగా చదవలేకపోతున్నానని, ఇవన్ని వదిలేయమని చెప్పినా కూడా రాత్రి 1.30 తరువాత వీడియో కాల్స్ మాట్లాడుతుందని సలామ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన టైమ్ పాస్ ప్రేమ వల్ల పిచ్చివాడ్ని అయ్యానని, బ్రతకలేకపోతున్నానని లెటర్?"లో వివరించాడు. మోసపోయిన అమాయకపు అబ్బాయిలకు న్యాయం చేయాలంటూ లెటర్ మీడియాను సలామ్ వేడుకున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధ్యాయులకు పదవ తరగతి సబ్జెక్టు మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీ





నెల్లూరు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో Democratic PRTU A.P రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను గారి నేతృత్వంలో జి.ప.ఉన్నత పాఠశాల ,కృషి నగర్ , నెల్లూరు రూరల్ మండలం ,జి.వ.ఉన్నత పాఠశాల , కరెంటంపాడు గ్రామం , ఆత్మకూరు మండలం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ఉదయగిరి గ్రామం ,ఉదయగిరి మండలం , ల లోని ఉపాధ్యాయులకు పదవ తరగతి సబ్జెక్టు మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృషి నగర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగ్ గారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఈ సంవత్సరం నుండి కేవలం ఆరు పేపర్ల తో నిర్వహించనుండగా వాటి బ్లూప్రింట్ , పరీక్ష మోడల్ పేపర్లతో పుస్తకాలను ముద్రించి ఉచితంగా పాఠశాలలకు ఇవ్వడం అనేది చాలా ఆనందదాయకం అని పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా అధ్యక్షులు మధుసూదనరెడ్డి గారు మాట్లాడుతూ భవిష్యత్తులో డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు , విధ్యార్థులకు ఉపయోగపడేలా కార్యక్రమాలు అనేకం చేపట్టనున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా శాఖ ప్రధానకార్యదర్శి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిన తోట శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఈ విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను గారు అభినందనీయులు అని పేర్కొనడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించబడటం జరుగుతుంది అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో గుంటూరు జిల్లా లో సోదరి , కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి సభ్యులు శ్రీమతి కల్పలత గారు ముఖ్య అతిధిగా విధ్యాసదస్సు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష , కార్యదర్శులు చింతగుంట మధుసూదనరెడ్డి గారు , తోట శ్రీనివాసులు గారు , గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు మంచికలపాటి గిరిధరసింగ్ గారు , ఓబుల్ రెడ్డి గారు , అల్లాభక్షు గారు , డాక్టర్ షేక్ గౌస్ బాషా గారు , షేక్ షరీఫ్ బాషా గారు , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది. తరువాత democratic PRTU A.P క్యాలెండర్లను, డైరీ లను పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం , జరిగింది.తరువాత Democratic PRTU నెల్లూరు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో పినాకిని సత్యాగ్రహ ( గాంధీ ) ఆశ్రమం సందర్శించి జాతిపిత గాంధీజీ కి పూలమాల తో స్మరించుకోవడం జరిగింది. వారి స్మృతులను మరొకసారి గుర్తుకు తెచ్చుకుని చర్చించుకోవడం జరిగింది.చివరగా అద్భుతమైన కార్యక్రమ రూపకల్పన చేసిన నెల్లూరు జిల్లా శాఖ వారిని రాష్ట్ర అధ్యక్షులు అభినందించడం జరిగింది.

# పొలిటికల్ హీట్ పెంచిన ఫ్లెక్సీ..

కర్నూలు, జనవరి 8: పొలిటికల్ హీట్ పెంచిన ఫ్లెక్సీ.. వైసీపీ ఎమ్మెల్యే తనయుడు బాలకృష్ణ సినిమాకు ఫ్లెక్సీ ఏర్పాటుసినిమాలు వేరు రాజకీయాలు వేరు అని పలు సందర్భాల్లో రాజకీయ నేతలు చెబుతూనే ఉంటారు. తెలంగాణలోని టీఆర్ఎస్ లోని మంత్రులు, నేతలే లేదు.. అటు ఆంధ్రప్రదేశ్ లోని పలువురు నేతలు తమ అభిమాన హీరో పవన్ కళ్యాణ్ , మెగాస్టార్ చిరంజీవి అని చెబుతూ ఉంటారు.. తాజాగా ఇదే విషయాన్నీ మరోసారి రుజువు చేశాడు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే తనయుడు.. ఉమ్మడి కర్నూలు జిల్లా లోని ఎమ్మిగనూరు రాజకీయాల్లో ఫ్లెక్సీ కలకలం రేపుతుంది. వైసీపీ ఎమ్మెల్యే తనయుడు బాలయ్య సినిమాకు ఫ్లెక్సీ ఏర్పాటు దుమారానికి దారి తీసింది. బాలయ్య కొత్త సినిమా వీరసింహారెడ్డి విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ రాజకీయ దుమారం రేపుతుంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తనయుడు తన ఫోటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చర్చనీయాంశమైంది. వైసీపీ వాళ్లు టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమాకు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అటు వైసీపీ, ఇటు టీడీపీ శ్రేణుల్లో ఆసక్తి రేపుతుంది. బాలయ్య సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో వైసీపీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తనయుడు ధరణిదర్ రెడ్డి ఫోటోతో ఫ్లెక్సీ ఎమ్మిగనూరులో హల్చల్ చేస్తుంది. పోస్టర్ లో బాలయ్య పక్కన ధరణిదర్ రెడ్డి ఫోటో పెట్టి రాబోయే తరానికి కాబోయే ఎమ్మెల్యే అంటూ రాసిన కొటేషన్స్ రాయించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ధరణిదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేస్తారనే టాక్ వినిపిస్తుంది.ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని వారసుడికి సీటు ఇవ్వాలంటూ అధిష్టానం దగ్గర ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రపోజల్ పెట్టినట్లు టాక్. ఇదే సమయంలో ఎమ్మిగనూరు నుంచి పోటీ చేసేందుకు మాజీ ఎం.పి బుట్టా రేణుక, లింగాయుత కార్పొరేషన్ చైర్మన్ రుద్ర గౌడ్, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డితో పాటు పెద్ద ఎత్తునే ఆశావాహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి సమయంలో ధరణిదర్ రెడ్డి ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం.. కాబోయే ఎమ్మెల్యే అని కొటేషన్స్ రాయడం ఆశావులకు కౌంటర్ గా కనిపిస్తుంది. ఈ ఫ్లెక్సీ వివాదం ఎంతవరకు దారితీస్తుందో అనే చర్చ జరుగుతోంది.

# షార్‌లో రన్ వే...

నెల్లూరు , జనవరి 8 : కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి 3వేల కోట్ల అవసరం, అయితే ఇప్పుడున్న రెండో లాంచింగ్ ప్యాడ్ ను భారీ ప్రయోగాలకు అనుగుణంగా మలచుకోవాలంటే రూ.400 కోట్ల ఖర్చుచేస్తే సరిపోతుందని శాస్త్రవేత్తలు అంచనాకు వచ్చారు.స్పేస్ షటిల్ ప్రయోగాల భారత్ లో ఇంకా ఊపందుకోలేదు. 2016లో ఖీఒఎ-ఊఆ తో ప్రయోగం చేసినా ఆ తర్వాత పూర్తి స్థాయిలో ఈ ప్రయోగాలు ఊపందుకోలేదు. ఇప్పుడు స్పేష్ షటిల్ ప్రయోగాల కోసం రన్ వే నిర్మించేందుకు శ్రీహరి కోటలోని షార్ అంతరిక్ష కేంద్రం సన్నాహాలు మొదలు పెట్టింది. భవిష్యత్తులో షార్‌లో స్పేస్ షటిల్ ప్రయోగాలు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు శాస్త్రవేత్తలు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. షార్ లోని సముద్ర తీరంలో 3 నుంచి 4 కి.మీ మేర రన్ వే ఏర్పాటు చేయబోతున్నారు. దీనిపై ఇప్పటికే ఉన్నతస్థాయి వర్గాలు సాధ్యాసాధ్యాలను పరిశీలించాయి. రక్షణ శాఖకు సైతం ఉపయోగపడేలా రన్ వే ను నిర్మించబోతున్నారు. స్పేస్ షటిల్ ప్రయోగాలతోపాటు, రక్షణ శాఖ అవసరాలను కూడా ఈ రన్ వే తీర్చే అవకాశాలున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రన్ వే నిర్మించాలనుకుంటున్నారు అధికారులు. స్పేస్ షటిల్ ప్రయోగాలు భవిష్యత్తులో ఊపందుకునే అవకాశాలున్నాయి. దీని కోసం ముందుగానే రన్ వే నిర్మిస్తున్నారు.భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో రెండో ప్రయోగ వేదిక విస్తరణపై ఇస్రో శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. త్వరలో గగన్ యాన్, చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్ 1 వంటి భారీ రాకెట్ ప్రయోగాలను ఇస్రో చేపట్టాల్సి ఉంది. ఇలాంటి ప్రయోగాల కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న రెండు ప్రయోగ వేదికలు సరిపోవు, వీటి కోసం ప్రత్యేక వేదిక కావాలని ఆలోచన చేస్తున్నారు అధికారులు. అయితే ప్రత్యేక లాంచ్ ప్యాడ్ నిర్మించాలంటే దానికి 3వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు కావాల్సి ఉంటుంది.ప్రస్తుతం షార్ లో రెండు లాంచింగ్ ప్యాడ్ లు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా మూడో లాంచింగ్ ప్యాడ్ నిర్మించాలంటే 3వేల కోట్లు నిధులు కావాలి, దానికి అదనపు సమయం కూడా పడుతుంది. కొత్త లాంచింగ్ ప్యాడ్ ఏర్పాటు చేయాలంటే ఐదేళ్లకుపైగా సమయం పడుతుంది. అందుకే ఈప్రతిపాదన విరమించుకున్నారు శాస్త్రవేత్తలు. ప్రస్తుతం ఉన్న రెండో వేదికనే దానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిపై నుంచే గగన్ యాన్, చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్ 1 వంటి రాకెట్ ప్రయోగాలు చేయాలని భావిస్తున్నారు.కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి 3వేల కోట్లు అవసరం, అయితే ఇప్పుడున్న రెండో లాంచింగ్ ప్యాడ్ ను భారీ ప్రయోగాలకు అనుగుణంగా మలచుకోవాలంటే రూ.400 కోట్ల ఖర్చుచేస్తే సరిపోతుందని శాస్త్రవేత్తలు అంచనాకు వచ్చారు. దీంతో ఆధునీకరణ పనులు చేపట్టబోతున్నారు. ప్రస్తుతం జి.ఎస్.ఎల్.వి మార్క్3 వాహకనౌకలో ఎల్110 మోటర్లు ఉపయోగిస్తున్నారు. దీని తర్వాత జరిగే ఎల్.వి.ఎం., జి.ఎస్.ఎల్.వి వాహకనౌకలకు సెమి క్రయోజనిక్ ఇంజిన్లు ఉపయోగిస్తారు. వీటిని దృష్టిలో ఉంచుకుని సెమి క్రయో స్టోరేజ్ తోపాటు అవసరమైన వసతులు రెండో లాంచింగ్ ప్యాడ్ వద్ద ఏర్పాటు చేస్తున్నారు. కేవలం దీనికోసమే రూ.300 కోట్లు ఖర్చు చేస్తున్నారు.గగన్ యాన్ ప్రయోగాలకు అవసరమైన పనులు బెంగళూరులో జరుగుతున్నాయి. దీనికోసం 100 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండో లాంచింగ్ ప్యాడ్ లోనే మార్పులు చేస్తున్నామని షార్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# పోలీసు యూనిఫాంలో రెడ్ శాండల్ స్మగ్లింగ్..

తిరుపతి, జనవరి 8 : శేషాచలం అటవీ ప్రాంతంకు సొంతమైన అరుదైన సంపద ఎర్రచందనం. శేషాచలం అటవీ ప్రాంతంలోని ఎర్రచందనం చెట్లను నరికి విదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు కొందరు స్మగ్లర్స్. అయితే ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు పక్కా వ్యూహంతో పోలీసు యూనిఫాంతో ఎర్రచందనం అక్రమ రవాణా కు పాల్పడున్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ బ్రదర్స్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వీరి వద్ద నుండి పోలీసు యూనిఫాం, సెల్‌ఫోన్స్, కారు, ఎర్రచందనం దుంగలలను టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి వెల్లడించిన వివరాల ప్రకారం.. పోలీసు యూనిఫాంలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ బ్రదర్స్ తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఎట్టకేలకు పట్టుకున్నాం. వివిధ జిల్లాల్లో దాదాపు 89 కేసులు ఉన్న ఈ స్మగ్లింగ్ సోదరులను కటకటాల వెనక్కు పంపారు. వారి నుంచి 31ఎర్రచందనం దుంగలు, ఆరు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి తెలిపారు. కడప జిల్లా చాపాడు మండలానికి చెందిన షేక్ చెంపతిలాల్ బాషా (36), షేక్ చంపతి జాకీయర్ (27)లు గత కొన్ని సంవత్సరాలుగా ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు తెలిపారు. చాలా కాలం వీరి కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. కొంతకాలంగా చేపట్టిన వ్యూహం ప్రకారం అరెస్టు చేసినట్లు తెలిపారు.ఎస్పీ చక్రవర్తి ఆధ్వర్యంలో సీఐ రామకృష్ణ, ఆర్ ఐ చిరంజీవులు టీమ్ ఏర్పేడు సమీపంలోని కృష్ణాపురం, మల్లెమడుగు, కరకంబాడి ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. కరకంబాడి ఫారెస్ట్ బీట్ అమర్ రాజా ఫ్యాక్టరీ విన్జియో కంపెనీ వద్ద కారుతో నిలబడి ఉన్న స్మగ్లర్ల ను గమనించారు.

పట్టుకునేందుకు వెళ్లడంతో పారి పోవడానికి ప్రయత్నించారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర మరికొంత మంది పోలీసులు చుట్టుముట్టి పట్టుకోవడానికి గలిగారు. వీరిని అంతర్రాష్ట్ర స్మగ్లర్లుగా గుర్తించారు. నిందితుల నుంచి 31ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నారు. కారులో పోలీసు యూనిఫాంను కూడా గుర్తించారు. పోలీసు యూనిఫాం వేసుకుని స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను హైజాక్ చేసి, ఇతర రాష్ట్రాలకు అమ్మేవారని తెలిపారు. 31ఎర్రచందనం దుంగలు విలువ 20లక్షలు ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ లో పాల్గొన్న వారికి ఎస్పీ రివార్డులు ప్రకటించారు.



# చెర్రీ మ్యాకోమ్యాన్ లుక్ వెనక ఎవరున్నారబ్బా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కొత్త లుక్ సర్ ప్రైజింగ్ గా లేదూ? .. ఇంతలోనే మ్యాకో లుక్ కి షిఫ్ట య్యాడు ఏంటి కథా కమామీషు? అంటే..వివరాల్లోకి వెళ్లాలి. 11 జనవరి 2023న కాలిఫోర్నియాలో జరగనున్న గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ వేడుకకు హాజరయ్యేందుకు మన చెర్రీ ఇప్పటికే సంసిద్ధమయ్యాడు. అంతకుముందే ఈ శనివారం సాయంత్రం కాలిఫోర్నియాలో జరిగిన అంతర్జాతీయ బ్రాండ్ లూయిస్ విట్టన్ మ్యాగజైన్ అవార్డ్ సీజన్ కిక్ ఆఫ్ పార్టీకి హాజరయ్యాడు. కొద్ది సేపటి క్రితమే ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఆర్ఆర్ఆర్ సీతారామరాజు లుక్ అమాంతం మారిపోయి షాకిస్తోంది. మాకో మ్యాన్ లుక్ వెనుక ఉన్న హెయిర్ స్టైలిస్ట్ మెగ్ లాహ్నర్ ఆ ఫోటోలను




ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. వీటికి లక్షలాదిగా లైక్ లు క్లిక్ లతో హోరెత్తుతోంది. అంతేకాదు.. వండర్ వుమన్ నటి సమంతా విన్ టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ తో ప్రేమలో పడిన ప్రముఖులలో ఒకరు అన్న సంగతి తెలిసినదే. సదరు నటీమణి వ్యాఖ్యానిస్తూ... అతను బాగున్నాడు!! అతని కోసం వేళ్లు పడ్డాయి(ఫోటోని ఫోన్ లో తరచి చూస్తూ)! అని వ్యాఖ్యానించారు. దీంతో నెటిజనులు ముఖ్యంగా చరణ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. చూస్తుండగానే చెర్రీ హాలీవుడ్ కి కానీ వెళ్లిపోతాడా? అంటూ ఒక సెక్షన్ మెగాభిమానుల్లో వింత ఆలోచనలు కూడా పుట్టుకొస్తున్నాయి.ఒకవేళ అతడు నటించిన సినిమాలను వరుసగా ఇక హాలీవుడ్ సినిమాలకు ధీటుగా రిలీజ్ చేసే వ్యూహం ఏదైనా రచిస్తుస్తాడా? తదుపరి సరికొత్త బిజినెస్ స్ట్రాటజీని అనుసరిస్తాడా? అన్నది కూడా ఆసక్తి కరంగా మారింది. రామ్ చరణ్ ఒక నటుడు .. ఎంటర్ ప్రెన్యూర్.. అంతకు మించి అనుభవం ఉన్న సినీ నిర్మాత. అందువల్ల ఏదైనా జరగొచ్చు. చెర్రీ త్వరలో హైదరాబాద్ కు తిరిగి వస్తాడు. శంకర్ షణ్ముగం దర్శకత్వంలో తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 షూటింగును తిరిగి ప్రారంభించనున్నాడు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ పొలిటికల్ థ్రిల్లర్ లో కియారా అద్వానీ కథానాయిక. సునీల్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఇప్పటికే సగం టాకీ చిత్రీకరణ పూర్తి చేసారని సమాచారం.

# అక్కడ బుల్లితెర మీద అదరగొట్టిన కార్తికేయ 2..!





2022 బాలీవుడ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయ పాలయ్యాయి. స్టార్ సినిమాలు సైతం అక్కడ క్లిక్ అవలేదు. మరోపక్క సౌత్ సినిమాలన్ని పాన్ ఇండియా స్థాయిలో విజయాన్ని అందుకున్నాయి. భారీ బడ్జెట్ సినిమాలే కాదు చిన్న బడ్జెట్ తో మంచి కంటెంట్ తో వచ్చిన సినిమాలు కూడా బాలీవుడ్ లో సూపర్ హిట్ అయ్యాయి. ఆ లిస్ట్ లో తెలుగు హీరో నిఖిల్ 18 పేజెస్ సినిమా కూడా ఉంది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో నిఖిల్ అదరగొట్టాడు.హిందీలో ఈ సినిమాని డబ్ చేసి రిలీజ్ చేయగా అక్కడ సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంది. అనుపమ్ ఖేర్ నటించడం.. ఆయన సీన్ సినిమాలో హైలెట్ అవడం లాంటి అంశాలు సినిమాకు బాగా కలిసి వచ్చాయి. కార్తికేయ 2 నేషనల్ వైడ్ సృష్టించిన హంగామా అంతా ఇంతా కాదు. 100 కోట్ల కలక్షన్స్ తో 2022 లో సూపర్ హిట్ గా నిలిచింది కార్తికేయ 2. ఇక వెండితెర మీదే కాదు బుల్లితెర మీద కూడా అద్భుతమైన రెస్పాన్స్ తెచ్చుకుంది కార్తికేయ 2. 2022 లో రిలీజైన సౌత్ సినిమాలు హిందీలో డబ్ అయ్యి సక్సెస్ అయిన వాటిలో బుల్లితెర మీద కూడా భారీ రేటింగ్ తెచుకున్నాయి.వాటిలో ఆర్.ఆర్.ఆర్ ఫస్ట్ ప్లేస్ లో ఉండగా సెకండ్ ప్లేస్ లో పుష్ప థర్డ్ ప్లేస్ లో కె.జి.ఎఫ్ 2 ఉన్నాయి. ఇక ఈ లిస్ట్ లో ఫోర్త్ ప్లేస్ దక్కించుకుంది కార్తికేయ 2. నిఖిల్ సినిమాకు నేషనల్ లెవల్ లో ఈ రేంజ్ రెస్పాన్స్ రావడం చాలా స్పెషల్ అని చెప్పొచ్చు. కార్తికేయ 2 టీం పడిన కష్టానికి బిగ్ స్క్రీన్ మీదే కాదు స్మాల్ స్క్రీన్ పై కూడా సినిమాను సూపర్ హిట్ చేశారు హిందీ ఆడియన్స్. ఏకంగా ఆర్.ఆర్.ఆర్ పుష్ప స్థాయిలో ఈ సినిమాను నిలబెట్టారు. ఇక హిందీలో లాస్ట్ ఇయర్ రిలీజైన డబ్ సినిమాల్లో టాప్ 1 టు టాప్ 10 సినిమాల లిస్ట్ చూస్తే ఫస్ట్ ప్లేస్ లో ఆర్.ఆర్.ఆర్ సెకండ్ ప్లేస్ లో పుష్ప థర్డ్ ప్లేస్ లో కె.జి.ఎఫ్ 2 ఫోర్త్ ప్లేస్ లో కార్తికేయ 2 ఐదు ఆరు స్థానాల్లో రాధే శ్యామ్ లైగర్ ఆరవ స్థానంలో వలిమై ఏడవ స్థానంలో విక్రం ఎనిమిదవ స్థానంలో మేజర్ తొమ్మిదవ స్థానంలో విక్రాంత్ రానా పదవ ప్లేస్ లో అమలా పాల్ కడవర్ సినిమాలు ఉన్నాయి.

# మాస్ రాజా అక్కడ ఖాతా తెరవలేదా..!



మాస్ మహారాజ్ రవితేజ లేటెస్ట్ సెన్సేషన్ ఆయనకు ఒక సరికొత్త ఊపు ఇచ్చింది. సినిమాలో ఓ గొప్పగా చెప్పుకునే స్టోరీ లేకపోయినా మాస్ ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసి సినిమా సూపర్ హిట్ కొట్టేసింది. రవితేజ శ్రీ లీల జోడీ సినిమాకు హెల్ప్ అయ్యింది. ఇక సినిమాకు జేంస్ ఇచ్చిన మ్యూజిక్ మరో హైలెట్ అయ్యింది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో 100 కోట్ల పైన గ్రాస్ తో వసూళ్ల హంగామా చేయగా ఓవర్సీస్ లో మాత్రం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోలేదు. యూఎస్ లో ధమాకా ఇప్పటివరకు 1 మిలియన్ మార్క్ క్రాస్ చేయలేదు.ఇక్కడ విశేషం ఏంటంటే ధమాకా రవితేజ కెరీర్ లో ఫస్ట్ హాఫ్ మిలియన్ కలెక్టెడ్ మూవీగా రికార్డ్ సాధించింది. అంతకుముందు వచ్చిన రవితేజ ఏ సినిమా కూడా కనీసం హాఫ్ మిలియన్ డాలర్స్ కూడా కలెక్ట్ చేయలేదు. మాస్ మహారాజా క్రేజ్ కేవలం తెలుగు రెండు రాష్ట్రాల వరకేనా ఓవర్సీస్ లో రవితేజని అభిమానించే వారు లేరా అంటే ఉన్నారు కానీ ఆయన చేసే సినిమాలన్ని తెలుగు ఆడియన్స్ కు ముఖ్యంగా మాస్ ఆడియన్స్ కి దగ్గరగా ఉండటం వల్ల అలా జరుగుతుంది.ధమాకా ఎలాగోలా హాఫ్ మిలియన్ డాలర్స్ వసూళు చేయగా.. అంతకుముందు రవితేజ హిట్ సినిమాలు బలుపు 449%ఖ% డాలర్స్ రాజా ది గ్రేట్ 388%ఖ% పవర్ 378క%ఖ% కిక్ 2 345%ఖ% డాలర్స్ వసూళు చేసింది. ధమాకా తో హాఫ్ మిలియన్ సాధించాడు రవితేజ. తెలుగులో మిగతా స్టార్స్ యువ హీరోలు కూడా యూఎస్ లో 1 మిలియన్ దాటి దూసుకెళ్తుంటే రవితేజ లాంటి సీనియర్ హీరో ఇప్పటివరకు అక్కడ మిలియన్ మార్క్ ఖాతా తెరవకపోవడం మాత్రం ఆలోచించాల్సిన విషయమే అని చెప్పొచ్చు.రవితేజ కేవలం తెలుగు ఆడియన్స్ గురించే కాకుండా ఓవర్సీస్ ఆడియన్స్ మెచ్చే కథలను కూడా చేస్తే బాగుంటుందని చెప్పొచ్చు. కొంతమంది స్టార్ హీరోలు ఓవర్సీస్ ఆడియన్స్ ని దృష్టిలో ఉంచుకుని కూడా కథలో కొన్ని మార్పులు చేస్తుంటారు. మరి రవితేజ ఫ్యూచర్ లో అయినా ఆ ఫీట్ సాధించేలా సినిమాలు తీయాలని ఆశిస్తున్నారు ఓవర్సీస్ రవితేజ ఫ్యాన్స్.

# వారసుడు భయపెడుతున్న రన్ టైం..!




టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తమిళ్ స్టార్ హీరో దళపతి విజయ్ తో వారిసు సినిమా చేసిన విషయం తెలిసిందే. తెలుగులో వారసుడుగా రిలీజ్ అవుతున్న ఈ సినిమా కోసం భారీ బడ్జెట్ కేటాయించారు నిర్మాత దిల్ రాజు. విజయ్ కి 100 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చి మరీ ఈ సినిమా తీసినట్టు టాక్. సినిమాలో ప్రకాష్ రాజ్ శ్రీకాంత్ శ్యాం ఇలా భారీ తారాగణంతో వారిసు తెరకెక్కించారు. రష్మిక మందన్న కథానాయికగా నటించడం కూడా ఈ సినిమాకు మరో ప్లస్ అయింది. ఇన్ని భారీ అంశాలు ఉన్నాయి కాబట్టే తెలుగులో ఈ సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు దిల్ రాజు.వాల్తేరు వీరయ్య వీర సింహా రెడ్డిలకు పోటీగా బరిలో దిగుతున్న వారసుడు సినిమా రన్ టైం విషయంలో ఫ్యాన్స్ ని భయపెడుతున్నాడు. అసలే ట్రైలర్ లో ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువ ఉన్నాయని తెలుస్తున్న ఈ మూవీ రన్ టైం కూడా 2 గంటల 50 నిమిషాలు అంటే 170 నిమిషాలు దాకా ఉంటుందని తెలుస్తుంది. సెన్సార్ టీం యు సర్టిఫికెట్ ఇచ్చినా సినిమా రన్ టైం అంత ఎక్కువ ఉండటం ఆడియన్స్ కు షాక్ ఇస్తుంది.

# చివరి నిమిషంలో మెగా ఈవెంట్ కి శ్రుతి డుమ్మా!


ఇది తాజా వార్త. వీరయ్య పూనకం ఎలా ఉంటుందో వీక్షించేందుకు నేటి సాయంత్రం విశాఖ-ఏయు గ్రౌండ్స్ కి భారీగా అభిమానులు క్యూకడుతుండగా.. వారిని నిరాశ పరిచే వార్త!!ఇంతకీ ఏమైంది? అంటే.. ఈ ఈవెంట్ కి మిలమిల మెరుపుల తారక అందాల శ్రుతిహాసన్ హాజరు కాలేకపోతోంది! కారణమేంటో తెలిస్తే అయ్యో! అనకుండా ఉండలేరు. ఇంతకీ శ్రుతికి ఏమైంది సడెన్ గా? అంటే.. తాను తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నానని అందుకే వీరయ్య వేడుకకు రాలేకపోతున్నానని తెలిపింది. మెగాస్టార్ చిరంజీవి- మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్ లో బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్ టైనర్ వాల్తేర్ వీరయ్యలో శృతి హాసన్ ప్రధాన కథానాయిక. మెగాస్టార్ తో రొమాన్స్ కామెడీని శ్రుతి ఒక రేంజులో వర్కవుట్ చేసిందని గుసగుస వినిపిస్తోంది. మాస్ వీరయ్యకు సరిజోడుగా శ్రుతి మెరుపులు మెరిపిస్తుందని ఇంతకుముందే విడుదలైన ట్రైలర్ వెల్లడించింది. సాయంత్రం వైజాగ్ లోని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ గ్రౌండ్స్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. దీనికి శ్రుతి హాసన్ హాజరవుతారని అంతా భావించారు. కానీ ఇంతలోనే సడెన్ ట్విస్ట్! శ్రుతి తాజాగా తన ఇన్ స్టాలో అదిరిపడే వార్తను షేర్ చేసింది. తాను అనారోగ్యంతో ఉన్నానని ఈవెంట్ కి రావడం లేదని తెలిపింది. నా అనారోగ్యం కారణంగా వాల్తేరు వీరయ్య గ్రాండ్ లాంచ్ కు హాజరుకానందుకు నేను చాలా హార్ట్ ఫుల్ గా బాధపడుతున్నాను. నేను చాలా అనారోగ్యంతో ఉన్నాను. ఈరోజు రాలేకపోతున్నాను అని తెలిపింది. అలాగే మొత్తం టీమ్ ఈవెంట్ ను ఆస్వాధించాలని ఆకాంక్షించింది. మొన్న బాలయ్య వీరసింహారెడ్డి ప్రీరిలీజ్ వేదికపై చీరకట్టులో గ్లామరస్ లుక్ తో నందమూరి అభిమానులను మురిపించిన శ్రుతిహాసన్ వీరయ్య ఈవెంట్లో మిస్సవుతుండడం నిజంగా మెగాభిమానులకు నిరాశ కలిగించే అంశమే. కానీ తప్పదు.. ఇలాంటి వేళ అనారోగ్యం ఇబ్బందికి గురి చేసింది. అయితే శ్రుతి ప్లేస్ ని కేథరిన్ కవర్ చేస్తుందేమో చూడాలి.వాల్తేరు





వీరయ్యలో కేథరిన్ థ్రెస్సా మరో కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. అయితే ట్రైలర్ లో కేథరిన్ పాత్రకు మరీ అంత ప్రాముఖ్యత కనిపించలేదు.

# "ఆదిపురుష్" రిలీజ్ పై ఓంరౌత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇపుడు పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి వీటిలో ఆల్రెడీ షూటింగ్ కంప్లీట్ అయ్యి రిలీజ్ కి కూడా సిద్ధం అయ్యిన చిత్రం "ఆదిపురుష్". బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన ఈ భారీ చిత్రం రామాయణ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కించగా అన్నీ బాగుండి ఉంటే ఈ సంక్రాంతి బరిలో నిలిచేది.ఇక ఈ భారీ సినిమా రిలీజ్ వాయిదా పడగా ఇప్పుడు మేకర్స్ సినిమా గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉన్నారు. లేటెస్ట్ గా అయితే దర్శకుడు ఓంరౌత్ ఆదిపురుష్ రిలీజ్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేయడం ఆసక్తిగా మారింది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాలా గ్రాండ్ రిలీజ్ చేస్తామని ఒక్క ఇంగ్లీష్ భాషలోనే కాకుండా గ్లోబల్ గా నలుమూలల్లో సాధ్యమైనన్ని భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేయడానికి తాము ప్లాన్ చేస్తున్నామని ఓం తెలిపాడు. మరి ఈ చిత్రం అయితే ప్రస్తుతానికి జూన్ రిలీజ్ కి ప్లానింగ్ లో ఉంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com